జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 64 | హైదరాబాద్, డిసెంబర్ 23 బుధవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00


## అదుపులోనే కొత్త రకం కరోనా: డబ్ల్యూహెచ్‌వో




హైదరాబాద్: బ్రిటన్‌లో బెంబేలెత్తిస్తున్న కొత్త రకం కరోనా వైరస్ అదుపులోనే ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం అమలులో ఉన్న విధానాలతో ఆ వైరస్ దూకుడును అడ్డుకోవచ్చు అని డబ్ల్యూహెచ్‌వో చెప్పింది. బ్రిటన్‌లో కొత్త కరోనా శరవేగంగా విస్తరిస్తున్నట్లు పరిశోధకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో డబ్ల్యూహెచ్‌వో స్పందించింది. కొత్త వైరస్ వ్యాప్తి రేటు అధికంగానే ఉన్నా.. ప్రస్తుతానికి మాత్రం కంట్రోల్‌లోనే ఉన్నదని డబ్ల్యూహెచ్‌వో ఎమర్జెన్సీ చీఫ్ మైఖేల్ ర్యాన్ తెలిపారు. అదుపులోనే ఉందంటే.. దాన్ని అలాగే వదిలేయలేమని ఆయన అన్నారు. బ్రిటన్ ఆరోగ్యశాఖ మంత్రి మాట్ హాన్‌కాక్ కొత్త వైరస్ గురించి ఇటీవల హెచ్చరిక చేసిన విషయం తెలిసిందే. కొత్త రకం కరోనా అదుపు తప్పినట్లు ఆయన అన్నారు. ప్రధాన వైరస్ స్ట్రెయిన్ కన్నా.. కొత్త రకం కరోనా సుమారు 70 శాతం వేగంగా విస్తరిస్తున్నట్లు మంత్రి మాట్ హాన్‌కాక్ తెలిపారు. ప్రస్తుతం అమలులోఉన్న వైరస్‌నియంత్రణఆంక్షలుకరెక్ట్‌గా ఉన్నాయన్నారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై లీగల్ చర్యలు

**సైబరాబాద్ సీపీ సజ్జనార్**



హైదరాబాద్: బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలకు సైబరాబాద్ సీపీ సజ్జనార్ కౌంటర్ ఇచ్చారు. పోలీసులు, డీజీపీపై కామెంట్లు చేయడం ఫ్యాషన్ అయిపోయిందని ఆయన మండిపడ్డారు. అధికార పార్టీకి పోలీసులు కొమ్ముకాస్తున్నారంటూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను సీపీ తప్పుబట్టారు. పోలీసులపై బీజేపీ నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కేసులు తప్పవని హెచ్చరించారు. రాజాసింగ్ వ్యాఖ్యలపై లీగల్ చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ తెలిపారు.

**ఆర్‌బీఐ దృష్టికి ఇన్‌స్టంట్ లోన్ల వ్యవహారం..**

ఇన్‌స్టంట్ లోన్లపై ఫిర్యాదులు వచ్చాయని సీపీ సజ్జనార్ వెల్లడించారు. క్యాష్ మామా, లోన్ జోన్, ధనాధన్ పేర్లతో లోన్‌లు ఇస్తున్నారని, ఇన్‌స్టంట్ లోన్ల వ్యవహారాన్ని ఆర్‌బీఐ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రాయదుర్గంలో రెండు కంపెనీలను గుర్తించామని, రెండు కంపెనీల్లో 110 మందికి పైగా టెలికాలర్స్ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఆరుగురు కంపెనీ నిర్వాహకులను అరెస్ట్ చేశామన్నారు. ల్యాప్‌టాప్‌లు, 22 ఫోన్లు, 18 బ్యాంక్ అకౌంట్లలో 1.52 కోట్లు సీజ్ చేసినట్లు సీపీ వెల్లడించారు.

## జీహెచ్‌ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికపై మార్గదర్శకాలు విడుదల

హైదరాబాద్‌డిసెంబర్ 22, ప్రజాపాలన : జీహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు సంబంధించి మార్గదర్శకాలను రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసింది. 91 సెక్షన్ ప్రకారం మొదటిసారిగా పాలక మండలి సమావేశంలోనే మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగాలని ఈసీ పేర్కొంది. ఇక సెక్షన్ 88డీ ప్రకారం.. గెలిచిన అభ్యర్థులను కార్పొరేటర్లుగా ప్రకటించిన నెల రోజుల లోపే మొదటి పాలక మండలి సమావేశం జరగాలని పేర్కొన్నారు. పాలక మండలి సమావేశం జరిగిన నాటి నుంచి ఆ కార్పొరేటర్ల పదవీ కాలం 5 సంవత్సరాల పాటు ఉంటుందన్నారు. కాగా, ప్రస్తుత జీహెచ్ఎంసీ పాలక మండలి పదవీ కాలం జనవరి 10వ తేదీతో ముగియనుంది. జనవరి 10 తరువాత తాజాగా గెలిచిన అభ్యర్థులను కార్పొరేటర్లుగా ప్రకటిస్తూ ఈసీ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది.

## మోదీకి అమెరికా అత్యున్నత పురస్కారం





వాషింగ్టన్,డిసెంబర్ 22, ప్రజాపాలన : డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్రమోదీని అత్యున్నత పురస్కారంతో సత్కరించింది. ప్రతిష్టాత్మక 'లీజియన్ ఆఫ్ మెరిట్' అవార్డును అందించింది. ప్రధాని మోదీ తరఫున ఈ అవార్డును శ్వేతసౌధంలో స్వీకరించారు. యూఎస్ నేషనల్ సెక్రటరీ అడ్వైజర్ రాబర్ట్ ఓబ్రియన్ దీన్ని తరణ్‌జిత్ సింగ్ సంధూకు అందజేశారు. అమెరికా-భారత వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచడంలో మోదీ కృషి చేసినందుకు ప్రధాని మోదీకి అవార్డును అందజేసినట్లు ఓబ్రియన్ ట్విట్టర్‌లో తెలిపారు. మీ నాయకత్వానికి ఇది గుర్తింపు అని ట్రంప్ అన్నట్టు రాబర్ట్ ట్వీట్ చేశారు. అలాగే ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్, జపాన్ మాజీ ప్రధాని షింజో అబేలకు ఈ పురస్కారాలు లభించాయి. ఆయా దేశాల రాయబారులు వీటిని అందుకున్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ పలు దేశాల నుంచి అవార్డులు అందుకున్నారు. 2016 లో సౌదీ అరేబియా ఆర్డర్ ఆఫ్ అబ్దుల్ అజీజ్, అదే సంవత్సరంలో 'ఘాజీ ఆమిర్ అమానుల్లాఖాన్ స్టేట్ ఆర్డర్' అవార్డును స్వీకరించారు. 2018లో గ్రాండ్ కాలర్ ఆఫ్ ది స్టేట్ ఆఫ్ పాలస్తీనా, 2019 లో యూఏఈ ఆర్డర్ ఆఫ్ ది జాయెద్ అవార్డు, అదే ఏడాది రష్యా ఆర్డర్ ఆఫ్ ఎండ్రు పురస్కారంతో బాటు ఆ సంవత్సరంలోనే మాల్దీవుల అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు.

## తెలంగాణలో మరో కొత్త మండలం

**సీఎం కేసీఆర్ గ్రీన్ సిగ్నల్..**



హైదరాబాద్,డిసెంబర్ 22, ప్రజాపాలన :తెలంగాణ రాష్ట్రంలో మరో కొత్త మండలం ఏర్పాటు కానుంది. మెదక్ జిల్లా తూప్రాన్ రెవెన్యూ డివిజన్‌లో కొత్తగా మాసాయిపేటను మండలంగా ఏర్పాటు చేసేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఆ మేరకు అధికారులను ఆదేశించారు. మిగతా 2లో..

## డబ్ల్యూహెచ్‌వో విచారణకు సిద్ధం..

### వుహాన్ ల్యాబ్ ప్రొఫెసర్



వూహాన్, డిసెంబర్ 22, ప్రజాపాలన : నోవెల్ కరోనా వైరస్ ప్రపంచాన్ని ఇంకా గడగడలాడిస్తూనే ఉన్నది. అయితే ఆ వైరస్ చైనాలోని వుహాన్ నగరంలో ఉన్న ఓ వైరాలజీ ల్యాబ్ నుంచి బయటపడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనాపై అగ్రరాజ్యం అమెరికా పలు మార్లు ఆగ్రహం కూడా వ్యక్తం చేసింది. చైనా వైఖరిని ఖండిస్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా తప్పుకున్న అంశం తెలిసిందే. కరోనా వైరస్ పుట్టుక గురించి దర్యాప్తు చేసేందుకు వచ్చే నెలలో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులు వుహాన్ ల్యాబ్‌కు వెళ్తున్నారు. ఆ ల్యాబ్‌లో చీఫ్ వైరాలజీ సైంటిస్టుగా ఉన్న ప్రొఫెసర్ షీ జెంగ్లీ .. డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధుల రాక గురించి ఓ మీడియా సంస్థతో రియాక్ట్ అయ్యారు. తమ ల్యాబ్‌కు ఎవరు వచ్చినా స్వాగతిస్తామని జెంగ్లీ తెలిపారు.

**మీడియాకు కష్టమే..**

చైనాలోని యూనన్ ప్రావిన్సులో ఉన్న టాంగువాన్ జిల్లాలో ఆ ల్యాబ్ ఉన్నది. వాస్తవానికి ఈ ల్యాబ్‌కు వెళ్లాలంటే అంత సులువు కాదు. కానీ జనవరిలో ఆ ల్యాబ్‌ను డబ్ల్యూహెచ్‌వో నిపుణులు సందర్శించనున్నారు. ఇటీవల ఓ మీడియా సంస్థ ఆ ల్యాబ్‌ను సందర్శించడానికి వెళ్తే.. చైనా అధికారులు వారిని అడ్డుకున్నారు. నిజానికి వైరస్ సహజసిద్ధంగా వచ్చిందా లేక ల్యాబ్‌లో తయారైన వైరస్ ఇలా మహమ్మారిగా మారిందా అన్న విషయాన్ని డబ్ల్యూహెచ్‌వో నిపుణులు ఎలా తేలుస్తారో వేచి చూడాల్సిందే.

**చైనా బ్యాట్‌వుమెన్ జెంగ్లీ..**

వుహాన్ వైరాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్న ప్రొఫెసర్ షీ జెంగ్లీ గతంలో అనేక అంతర్జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. సార్స్ వైరస్‌ను గుర్తించింది ఆమే కావడం విశేషం. యునాన్ గుహల్లో ఉన్న గబ్బిలాల నుంచే సార్స్ వ్యాపించినట్లు కొన్ని అనుమానాలు ఉన్నాయి. అయితే వైరాలజీ ల్యాబ్ చీఫ్‌గా ఉన్న ప్రొఫెసర్ జెంగ్లీని చైనా బ్యాట్‌వుమెన్‌గా పిలుస్తుంటారు. మిగతా 2లో..



## టీఆర్ఎస్‌కు కాలం దగ్గర పడింది: ఉత్తమ్

హైదరాబాద్: టీఆర్ఎస్‌కు కాలం దగ్గర పడిందని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఇక కల్వకుంట్ల కంపెనీ ఇంటికి పోవాల్సిందేనని తెలిపారు. గ్రామ పంచాయితీలు నిర్వీర్యం అయ్యా యని తప్పుబట్టారు. గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను టీఆర్ఎస్ వేధిస్తోందని ఉత్తమ్ దుయ్యబట్టారు. ఇలాంటి దరిద్రపు పాలన ఎన్నడూ చూడలేదని తప్పుబట్టారు. శాతి యుతంగా దీక్ష చేస్తుంటే అరెస్ట్ చేస్తు న్నారని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన ఫైనాన్స్ కమిషన్ నిధులను వాడుకున్నారని, సర్పంచ్, ఉప సర్పంచులకు చెక్ పవర్ విడ్దూరమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

## వ్యవసాయ చట్టాలు రైతుల ప్రయోజనాల కోసమే

**కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి**



ఆదిలాబాద్,డిసెంబర్ 22, ప్రజాపాలన : రైతుల ప్రయోజనాల కోసమే వ్యవసాయ చట్టాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. విపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణలో రైతుల పరిస్థితి బాగోలేదన్నారు. కేసీఆర్‌కు ప్రజల సమస్యలు వినే ఓపిక లేదని విమర్శించారు. మంత్రులు, ఎమ్మెల్యేలకే సీఎం అపాయింట్‌మెంట్ లేదన్నారు. తండ్రి, కొడుకుల పాలనతో రాష్ట్రం నష్టపోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల, ఓవైసీ కుటుంబాలు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాయన్నారు.

**రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రాష్ట్ర వాటా వెంటనే చెల్లించాలి**

వందల, వేల కోట్లను దుబారా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం మాత్రం నిధులు విడుదల చేయడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... కమీషన్ల పేరిట దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆదిలాబాద్‌లో రిమ్స్‌కు అనుబంధంగా కేంద్రం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కోసం రూ.120కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. అయితే నాలుగేళ్లు అయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రూ.30కోట్ల రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో పనులు సాగడం లేదన్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికైనా స్పందించి... అవసరమైన నిధులు విడుదల చేయాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.




# మా ఇంటికి రండి లబ్దిదారుల పిలుపు

## ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 ( ప్రజాపాలన ) : గ్రామంలోని అభివృద్ధిని, సమస్యలను, లబ్దిదారుల ఆర్థిక స్థితిగతులను అతి దగ్గరగా పరిశీలించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. మంగళవారం జిల్లా పరిధిలోని వికారాబాద్ మండల పరిధిలోని ఎర్రవల్లి, అత్తెల్లి, మదన్ పల్లి, రాళ్ళ చిట్టెంపల్లి, సర్పన్ పల్లి, పులుసుమామిడి గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు మల్లమ్మ, మోహన్, ముష్లయా యాస్మిన్ బేగమ్, విజయరాజు ముదిరాజ్, షాకేరా బేగం, నారెగూడెం కమాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత పాలకులు దళారి వ్యవస్థను పెంచిపోషించిన దాన్ని నిర్మూలించుటకు " మా ఇంటికి రండి " అనే వినూత్న కార్యక్రమం మంచి ఉపకరణంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చేసే పనిలో నీతి, నిజాయతీ, దృఢసంకల్పం ఉంటే ప్రజలు నిదానంగానైనా తెలుకుంటారని వివరించారు. నేరుగా లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేయడం వలన లబ్దిదారుల ఇంటిల్లిపాదుల సంతోషం వెలకట్టలేనిదని అన్నారు. లబ్దిదారులతో మాట్లాడేందుకు వారి ఇంటి ముందే కూర్చొని వారు చెప్పే సమస్యలను వింటే మా ఇంటి కుటుంబ సభ్యుడే మా సమస్యలను వింటున్నాడనే భావన కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేపడుతున్న షాదీముబారక్/ కళ్యాణ లక్ష్మి పథకాలు నిరుపేదల ఆడపిల్లల తల్లి దండ్రులకు ఎంతో మనో ధైర్యాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. ఎక్కడ మధ్యవర్తిత్వం ఉండకూడదు, చెక్కులని నేరుగా లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నామన్నారు. ఈ పర్యటనలో భాగంగా పేదల కష్టసుఖాలను తెలుసుకోవటం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెళ్ళిళ్ళ భారం తగ్గిందని తెలిపారు. పేదల సంక్షేమానికి కేసిఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసస్తూ పేదల కష్టాల్లో పాలువంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రమోదిని రెడ్డి, ఏఎంసి చైర్మన్ విజయ్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు వెంకటయ్య, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, అధికారులు, నాయకులు గఫార్ తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తుగా కాంగ్రెస్ నాయకుల అరెస్టు

వలిగొండ ప్రజాపాలన రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు కేటాయించకుండా వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఏఐసిసి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద రాజీవ్ గాంధీ పంచాయితీ రాజ్ సంఘటన సత్యాగ్రహ దీక్షలో పాల్గొనేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు వెళ్తారని వారిని ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం వారిని స్వంత పూచీకత్తుతో వదిలారు. ఈ కార్యక్రమంలో ఉలిపే మల్లేశం,కుంభం వెంకట పాపిరెడ్డి,కంకల కృష్ణ,రాపోలు శ్రీనివాస్,పోలేపాక జానకిరాములు,బెల్లి చంద్రశేఖర్,ఎండి ఖుర్షీద్,కొత్త వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 ( ప్రజాపాలన ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాల నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పౌర్ణమి బసు పర్యటించి కలిసి పరిశీలించారు. మంగళవారం మోమిన్పేట్ మండలం లోని గోవిందా పూర్ గ్రామంలో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులు పరిశీలించారు. మరుగుదొడ్ల మీద పైకప్పు నిర్మించాలని తెలిపారు. మల్రెడ్డి గుడా లో వైకుంఠధామం కేటాయించిన స్థలాన్ని పరిశీలించి గ్రామానికి చాలా దూరం లో ఉన్న ప్రజల ఉపయోగార్థం గ్రామానికి సమీపాన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గుర్తించమని ఎంపీడీవో ను ఆదేశించారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులను, డి ఆర్ సి సెంటర్ ను పరిశీలించి చుట్టూ గచ్చకాయ మొక్కలను నాటిలని సూచించారు. అనంతరం కేసారం గ్రామంలో నిర్మిస్తున్న వైకుంఠదామం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజా రెడ్డి, మండల స్పెషల్ అధికారి బాబు మోసెస్, డిఈ మాధవ రెడ్డి, సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తెచ్చినవి ముమ్మాటికి రైతు వ్యతిరేక చట్టాలే:ఎమ్మెల్యే గుమ్మడి



భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రజాపాలన డిసెంబర్22 : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలు మమ్ముట్టికి రైతు వ్యతిరేక చట్టాలు అని బిజెపి ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసే వరకు దేశంలో ఉద్యమం ఆగదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య పార్టీ రాష్ట్ర నాయకులు అవును మధు %ూాఔ% రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ అన్నారు. మంగళవారం న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా చౌక్లో నిరసన దీక్ష కార్యక్రమంలో ప్రసంగించారు. దేశంలో ఎన్నడూలేని విధంగా రక్తం గడ్డకట్టే చలిలో రైతులు ఢిల్లీ చుట్టూ శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తుంటే ఈ ఉద్యమాన్ని పరిష్కరించక పోవడం గురించి ఆలోచించకుండా కుట్రపూరితంగా అణచివేయుటకు నిర్బంధం ప్రయోగిస్తుందని మరోపక్క తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. రైతుల పదవుల కోసం లేక అధికారం కోసం నిరాహార దీక్షలు చేయడం లేదని దేశం కోసం వ్యవసాయ రంగాన్ని రక్షించడం కోసం జరుగుతున్న ఉద్యమం అని అన్నారు రోజురోజుకు దేశంలో ఈ ఉద్యమానికి మద్దతు పెరుగుతుందని ప్రపంచ వ్యాప్తంగా మద్దతు లభిస్తుందని అనారు చేశారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని స్వామినాథన్ కమిషన్ సూచనలకు అనుగుణంగా గిట్టుబాటు ధరలు చట్టం చేయాలని హితవు పలికారు లేకపోతే రాబోవు కాలంలో రైతు ఉద్యమం ఉధృతం అవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ ధర్నా చౌక్ కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వివిధ పార్టీల నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి .అన్నవరపు సత్యనారాయణ. నాగ సీతారాములు.ఎల్ విశ్వనాథం. కే సురేందర్ తాళ్లూరు వెంకటేశ్వర్లు .తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నాయినిరాజు .అజ్మీర బిచ్చ .కి.నర్సయ్య.పి.సతీష్ .సంజీవ్ .చంద్రశేఖర్ .ఉమర్ .ముతిసత్యం ఎంపీపీ రామక్క జడ్పిటీసీ సుందర్ .ముద్ద బిక్షం పాల్గొన్నారు

## అధికారుల బదిలీ:జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22, ప్రజాపాలన:జిల్లాలో ఇద్దరు అధికారులకు స్థానచలనం కలిగిస్తూ బదిలీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం మందమర్రి మండల తహశిల్దార్ గా పని చేస్తున్న వి.మోహన్రెడ్డిని జైపూర్ తహశిల్దార్ జిల్లా కలెక్టరేట్ పర్యవేక్షకులుగా పని చేస్తున్న జె.రాజలింగంను మందమర్రి తహశీల్దార్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

## బీరుపూర్ మండలంలో ఎంపీ అర్వింద్ పర్యటన



బీరుపూర్, డిసెంబర్ 22 (ప్రజాపాలన): బీరుపూర్ మండలంలోని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి పర్యటన చేశారు. నరసింహులపల్లి గ్రామంలో బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం తుంగూర్ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అబద్ధాలతో పుట గడుపుతున్నారని మండిపడ్డారు. ఇండ్లు ఇవ్వలేక బీదలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీరుపూర్ మండలంలో నవోదయ స్కూల్ మరియు కేంద్రియా విశ్వవిద్యాలయం మంజూరుకు హామీ ఇచ్చారు. త్వరలో ఎంపీ లాడ్స్ నుండి అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. వివిధ గ్రామాలకు చెందిన యువకులు బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు నియోజకవర్గ ఇంచార్జి ముందుగంటి రవీందర్ రెడ్డి జెఎన్ వెంకట్ బాగోజి భాస్కర్ రాగిల్ల సత్యనారాయణ సారంగాపూర్ మండల అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ బీరుపూర్ మండల అధ్యక్షుడు సిపతి రమేష్ శీలం భూమేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబ్ల్యూహెచ్వో విచారణకు సిద్ధం..

(మొదటిపేజీ తరువాయి)

సార్స్ లాంటి మహమ్మారులు మళ్లీ రాకుండా ఉండేందుకు చేపడుతున్న ప్రాజెక్టులు ఆమె ఆధ్వర్యంలోనే కొనసాగుతున్నాయి. వుహాన్ ల్యాబ్లో జరుగుతున్న గబ్బిలాల పరీక్షల వల్ల అక్కడ వైరస్ వ్యాప్తి చెందినట్లు ఆరోపణలు ఉన్నాయి. తొలుత వుహాన్ నగరంలోనే వైరస్ భీకర స్థాయిలో ప్రాణ నష్టాన్ని మిగిల్చింది.

**ల్యాబ్ నుంచా.. జంతువుల నుంచా ?**

గబ్బిల్లాలో ఉన్న సార్స్ జన్యువు.. మనుషులకు పాకి అది మహమ్మారిగా మారినట్లు కొందరు అనుమానిస్తున్నారు. కానీ ఆ వైరస్ వుహాన్ ల్యాబ్ నుంచి బయటకు పొక్కినట్లు కొందరు భావిస్తున్నారు. దీనిపై ల్యాబ్ శాస్త్రవేత్తలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేసినా.. చైనా ప్రభుత్వం మాత్రం ఎటువంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు. తమ ల్యాబ్కు వచ్చినవారు పారదర్శకంగా, నమ్మకంతో చర్చించాలని ప్రొఫెసర్ జెంగ్లీ తెలిపారు.

**వుహాన్ మార్కెట్పై ఆరా..**

వుహాన్ వెళ్తున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ బృందంలో బ్రిటీష్ జువాలజిస్ట్ పీటర్ డస్జాక్ ఉన్నారు. జువాలజిస్ట్ పీటర్ గతంలో ప్రొఫెసర్ జెంగ్లీతో కలిసి పనిచేశారు. ల్యాబ్ లీక్ కుట్రను పీటర్ ఖండించారు. తాజా కరోనా పరిస్థితికి ల్యాబ్ లీకేజీతో సంబంధం ఉందా లేదా అన్న అంశాలను పరిశీలించనున్నట్లు ఆయన చెప్పారు. వైరాలజీ ల్యాబ్ ఇచ్చే అంశాల ఆధారంగా తాము పనిచేయనున్నట్లు ఆయన చెప్పారు. వుహాన్లో ఉన్న జంతు మార్కెట్లో కూడా డబ్ల్యూహెచ్వో బృందం దర్యాప్తు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. కానీ చైనా అధికారులు మాత్రం ఆ మార్కెట్ నుంచి వైరస్ వ్యాపించినట్లు అంగీకరించడంలేదు. ఎక్కువ కేసులు ఎక్కడ నమోదు అయ్యాయి, ఎవరితో ఎవరు కాంటాక్ట్ అయ్యారు, మార్కెట్కు జంతువులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఇలాంటి అనేక అంశాలను పరిశీలించనున్నట్లు చెప్పారు. డబ్ల్యూహెచ్వో చేపట్టనున్న దర్యాప్తునకు చైనా ఎంత వరకు సహకరిస్తుందో వేచి చూడాల్సిందే.

## మాదిగ జాతి సంక్షేమమే లక్ష్యంగా కృషి

### ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 ( ప్రజాపాలన ) : మాదిగ జాతి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కృషి చేశానని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గౌళికార్ వేడుక వేదికలో వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ వి.ఆనంద్ ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి అభివృద్ధి కొరకు, మాదిగ జాతి సంక్షేమం కోసం నేను చేసిన ఉద్యమాన్ని గుర్తించి కొన్ని రాజకీయ పార్టీలు నాకు ఎన్నో పదవుల బేరం చూపారని అన్నారు. కానీ నేను పదవులకు ఆశపడలేదు మాదిగ జాతి సంక్షేమం కోసం అభివృద్ధి కొరకు చేస్తున్న ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేసి జైలుకు వెళ్ళాను అని అన్నారు. తెలంగాణ హైదరాబాద్ లో , ఆంధ్రప్రదేశ్ అమరావతి లో కూడా మాదిగ జాతి బిడ్డలు అందరూ సహకరిస్తే ఏ రాజకీయ పార్టీలకు ఆశపడకుండా మన మాదిగ జాతి కొరకు భవనాలు నిర్మించుకుందాం అన్నారు. భారత దేశాన్నైనా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలను మాదిగ జాతి నాయకుడు మాత్రమే పరిపాలించాలని సూచించారు. మాదిగ జాతి అభివృద్ధి చెందడమే తన అంతిమ లక్ష్యం అన్నారు. ప్రతి రాజకీయ పార్టీలో మాదిగ జాతి నాయకులు ఉన్నారు కానీ వారు ఇతర కులాలకు సేవకులుగా బానిసలుగా మాత్రమే పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ జాతి కొరకు ఎదిరించి మాట్లాడే నాయకుడు లేరు అన్నారు. అందుకే తాను పదవులకు ఆశించకుండా తన మాదిగ జాతి అభివృద్ధి కొరకు ఉద్యమంలో ఇంకా కొనసాగుతున్నానని అన్నారు. ఈ మధ్య కాలంలో మహిళల పై హత్యాచారాలు జరుగుతున్నాయి. కానీ అగ్రకులాల మహిళలపై హత్యాచారం చేసిన దళిత నిందితులకు మాత్రమే కఠినమైన శిక్షలు అమలుచేస్తున్నారు. ఎన్కౌంటర్ కూడా చేస్తున్నారు. కాని దళిత మహిళల పై హత్యాచారం చేసిన అగ్రకులాల నిందితులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ రావుగల్ల బాబు మాదిగ, రాంచందర్, అనంతయ్య,నర్సిములు, మద్దిలేటి మాదిగ, సాయికృష్ణ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్133 వ జయంతి

### భారత దేశానికి గొప్ప గణిత శాస్త్రవేత్త జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22(ప్రజాపాలన): భారతదేశానికి చెందిన గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ 133 వ జయంతిని పురస్కరించుకుని ఆసిఫాబాద్ జిల్లాలో గల కాగజ్ నగర్ పట్టణంలోని కె.జి.బి.వి పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత శాస్త్రవేత్త అని, ప్రముఖ గణిత ప్రొఫెసర్ హార్డీ నీ విస్మయపరిచే త్రికోణమితి మరియు అతి క్లిష్టమైన సూత్రాలు కనుక్కొని భారత కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పడాని, శ్రీనివాస రామానుజన్ బాటలోనే అనేక గణిత శాస్త్ర పుస్తకాలు బోధించ పడుతున్నాయని కొనియాడారు. అనంతరం సిర్పూర్ (టి) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గణితంలో ఎంతో సాధించిన శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎన్నో ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, కమలాకర్ రెడ్డి, కల్వల శంకర్, స్వప్న లక్ష్మీ నరసింహం,లు పాల్గొన్నారు.



## తెలంగాణలో మరో కొత్త మండలం

(మొదటిపేజీ తరువాయి)

నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు మాసాయిపేటను మండలంగా ఏర్పాటు చేసేందుకు సీఎం అంగీకరించారు. కాగా, చేగుంట మండలంలోని 3 గ్రామాలు, యెల్దుర్తి మండలంలోని 6 గ్రామాలు మొత్తంగా 9 గ్రామాలతో మాసాయిపేట మండలాన్ని ఏర్ పాటు చేస్తున్నారు. నూతన మండలం ఏర్పాటుకు సంబంధించిన ఉత్తర్వులు త్వరలోనే జారీ కానున్నాయి.

## జనసేవ సద్భావన పురస్కార్ అవార్డు అందుకున్న సామాజిక సేవా రత్న సదా నరసింహ




శేరిలింగంపల్లి, డిసెంబర్ 22 (ప్రజాపాలన) : న్యూ ఢిల్లీ ది పార్క్ హెూటల్ వద్ద డాక్టర్ ఆర్ఎస్ అహల్వాత్ (ఫౌండర్, భారత్ వికాస్ పరిషత్), డాక్టర్ వివేక్ దీక్షిత్ ( సీనియర్ సైంటిస్ట్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్), డాక్టర్ ఆచార్య మహా ప్రభ కిరణ్ (ఛైర్ పర్సన్, యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్), డాక్టర్ నరేంద్ర జైన్( ప్రెసిడెంట్, భారత్ వికాస్ పరిషత్) ఆధ్వర్యంలో జనసేవ సద్భావన పురస్కార్ అవార్డును సామాజిక సేవా రత్న సదా నరసింహ కి ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. సదా నరసింహ కూకట్పల్లి నియోజకవర్గం హైదర్నగర్ డివిజన్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు తీసుకుని, సమర్థవంతంగా నిరుపేద ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందిస్తున్నారు. గత 30 సంవత్సరా ల నుండి తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో హెల్త్ క్యాంపులు, సామాజిక సేవ నిర్వహిస్తున్నారు. సదా నరసింహ 73 సంవత్సరాల వయసు ఉన్నాకూడా కరోనా వైరస్ విజృంభిస్తున్న సమయంలో పేద ప్రజలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదర్ నగర్ డివిజన్ తరపున జనసేవ సద్భావన పురస్కార్ అవార్డు పొందడం మనసుకు చాలా సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.

## దేశ రాజధాని ఢిల్లీలో మద్దెల కు జాతీయ పురస్కారం ప్రధానం




కొత్తగూడెం, డిసెంబర్ 22 (ప్రజాపాలన) :జాతీయ జనసేవ సద్భావన పురస్కారాన్ని మద్దెలశివ కుమార్ కు ప్రధానం చేసిన వరల్డ్ పీస్ యూనివర్సిటీ అక్రిడేషన్ అవార్డ్స్ జర్మనీ యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఢిల్లీ భారత్ వికాస్ పరిషత్ మద్దెల శివ కుమార్ బహుముఖ ప్రజ్ఞాశాలి గా పలు రంగాలలో అందిస్తున్న నిరంతర సేవలు ఈ జాతీయ అవార్డు కె గర్వకారణం గత 30 సంవత్సరాల సుదీర్ఘ కాలంగా విద్యా సాహిత్య సాంస్కృతిక ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవా రంగాలలో అభాగ్యులకు అన్నార్తులకు అవసరత ఉన్నవాళ్లకి సమసమాజ స్థాపన కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ పిలుపునిచ్చిన పే బ్యాక్ టు ద సొసైటీ కి కనిత్యవసర వస్తువులు కూరగాయలు బట్టలు డబ్బులు నిత్యావసర వస్తువులు బట్టలు కూరగాయలు డబ్బులు పంపిణీ చేశారని ఈ అవార్డుకు మద్దెల అన్ని విధాలా అర్హుడని ట్టుబడి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు కంటే వరదలు గుజరాత్ భూకంపం తుఫానులు కార్గిల్ యుద్ధం లాంటి విపత్తులు సంభవించినప్పుడు సంచార సాంస్కృతిక యాత్రలను నిర్వహించి తమ అభ్యుదయ కళా సేవాసమితి ఆధ్వర్యంలో బాధితులకు వేలాది రూపాయలను బట్టలను అవసరమైన సామాగ్రిని అందజేయడమే గాక ప్రతియేటా సాహిత్య సంగీత సాంస్కృతిక కార్యక్రమాలను తమ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ అంతేగాక కరోనా విపత్తులో కూడా దాదాపు మూడు లక్షల రూపాయల విలువైననిత్యావసర వస్తువులను కూరగాయలను బట్టలను డబ్బులను పంపిణీ చేసి అనునిత్యం సేవాకార్యక్రమాలలో ముందుకు సాగే మద్దెల శివ కుమార్ ఈ జాతీయ అవార్డుకు అన్నివిధాలా అర్హత గలవాడని ఈ అవార్డు తెలంగాణకే గర్వకారణమని లోక్ సభ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ అనిల్ కుమార్ యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జాతీయ చైర్మన్ మరియు మాజీ సెన్సార్ బోర్డు చైర్మన్ ఆచార్య ప్రభా కిరణ్ నాఫెడ్ చైర్మన్ శ్రీ అశోక్ ఠాకూర్ భారత వికాస్ పరిషత్ జాతీయ చైర్మన్ శ్రీ నరేంద్ర జైన్ తదితరులు ఉద్ఘాటించారు ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలోని పార్క్ హెూటల్లో తెలంగాణ కళామతల్లి ముద్దుబిడ్డ మరియు కొత్తగూడెం వాస్తవ్యులు కవి సినీ గీతరచయిత గాయకులు సమాజసేవకులు మద్దెల శివ కుమార్ ను జాతీయ జనసేవ సద్భావన పురస్కారంతో ఘనంగా సత్కరించి అభినందించారు. పూలమాలలు శాలువాలతో సత్కరించారు మెమెంటో ను సర్టిఫికెట్ ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ 30 సంవత్సరాల తన సుదీర్ఘ సామాజిక సాంస్కృతిక సాహిత్య ఆధ్యాత్మిక దళిత రంగాలలో తాను అందిస్తున్న నిరంతర సేవలను గుర్తించి ఈ జాతీయ సేవా పురస్కారాన్ని అందించడం ఎంతో ఆనందదాయకం అని భవిష్యత్తులో ఇంకా నా సేవా కార్యక్రమాలను విస్తృత పరచటానికి ఈ జాతీయ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని హర్షం వ్యక్తం చేశారు చివరిగా మద్దెల జాతీయ సమైక్యత పై ఆంగ్లంలో చక్కని ఉపన్యాసాలు ఇచ్చి ఏది హిందూ ఏది ముస్లిం ఏది క్రైస్తవ మని జాతీయ సమైక్యత గీతాన్ని ఆలపించి అందరినీ అలరించారు ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత మద్దెల తోబాటు లోక్సభ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ అనిల్ కుమార్ జాతీయ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ మరియు మాజీ సెన్సార్ బోర్డు చైర్మన్ ఆచార్య ప్రభా కిరణ్ నాఫెడ్ చైర్మన్ శ్రీ అశోక్ ఠాకూర్ భారత వికాస్ పరిషత్ జాతీయ అధ్యక్షులు శ్రీ నరేంద్ర జైన్ జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు మరియు సమాజసేవకులు గొల్లపల్లి దయానంద రావు కళ పత్రిక అధినేత శ్రీ మహమ్మద్ రఫీ ఆదర్శ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ కుసుమ భోగరాజు సాదా నరసింహ బీహారీ జూపాక మాధవి ఓం ప్రకాష్ డాక్టర్ వివేక్ దీక్షిత్ సీనియర్ సైంటిస్ట్ ఆలిండియా మెడికల్ సైన్సెస్ తదితర మేధావులు ఎందరో పాల్గొన్నారు

## తెలంగాణలో తగ్గిన కరోనా పరీక్షల ధరలు




హైదరాబాద్: కరోనా పరీక్షల ధరలను తెలంగాణ ప్రభుత్వం తగ్గించింది. ఆర్టీపీసీఆర్ టెస్టు ధర రూ.850 నుంచి రూ.500కి తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటి వద్ద శాంపిల్ పరీక్ష ధర రూ.1200 నుంచి రూ.700కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.కరోనా పరీక్షల సంఖ్య పెంచేందుకే ధరలు తగ్గించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ పేర్కొంది. ఇది ఇలా ఉండగా, బ్రిటన్లో కరోనా తీవ్రరూపం దాల్చడంతో తెలంగాణ అప్రమత్తమైంది. యూకే ప్రయాణికులను ట్రాక్ చేస్తున్నామని, వారం రోజుల్లో యూకే నుంచి 358 మంది వచ్చినట్టు గుర్తించామని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ వెల్లడించారు. స్ట్రెయిన్ వ్యాప్తి నిరోధక చర్యల్లో భాగంగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. బ్రిటన్ నుంచి వచ్చే విమానాలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. భారత్ వచ్చాక ఆర్టీ పీసీఆర్ పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని కేంద్రం ఆదేశించింది.

## ఆన్ లైన్ లోన్ యాప్స్ కు చుక్కలు చూపించిన పోలీసులు

హైదరాబాద్, డిసెంబర్ 22, : ప్రజలను పట్టి పీడిస్తున్న ఆన్లైన్ లోన్ యాప్స్ గుట్టును హైదరాబాద్ పోలీసులు రట్టు చేశారు. మొత్తం మూడుచోట్ల మైక్రోఫైనాన్స్ యాప్స్ కాల్సెంటర్స్ గుర్తించారు. దేశ వ్యాప్తంగా మూడుచోట్ల పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్లోని పంజాగుట్ట, బేగంపేటలో సీసీఎస్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఇక ఢిల్లీలోని గురుగ్రామ్లోనూ పోలీసులు సోదాలు నిర్వహిస్తున్నారు. గురుగ్రామ్ కేంద్రంగా ఆన్లైన్ లోన్ యాప్స్ నడుస్తున్నట్టు గుర్తించారు. ఢిల్లీలో కాల్సెంటర్ ఉన్నట్టు గుర్తించిన పోలీసులు.. అందులో పనిచేస్తోన్న 400మంది ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నారు. ఇటు హైదరాబాద్లోని రెండు కాల్సెంటర్లలో పనిచేస్తోన్న 700మందిని అదుపులోకి తీసుకున్నారు. బేగంపేట, పంజాగుట్టలోని కాల్సెంటర్స్పై పోలీసుల తనిఖీలు కొనసాగుతున్నాయి. కాల్సెంటర్లో పనిచేస్తోన్న ఉద్యోగులను పోలీసులు ప్రశ్నిస్తోన్నారు. ప్రజలను పట్టిపీడిస్తున్న మైక్రోఫైనాన్స్ యాప్స్ వెనుక చైనా కంపెనీలు ఉన్నట్లు భావిస్తున్నారు.ఆన్లైన్ లోన్ యాప్స్ కీచకపర్వానికి తెర తీస్తున్నాయి. వడ్డీకి డబ్బులు ఇచ్చినట్లే ఇచ్చి.. అవి రాబట్టేందుకు ఎంతకైనా తెగిస్తున్నాయి. లోన్ తీసుకున్న వారికి ఫోన్లు చేసి బెదిరిస్తున్నాయి. వారి బంధువులు.. తెలిసిన వారికి బెదిరింపులు తప్పవంటూ హెచ్చరిస్తున్నాయి. తీసుకున్న డబ్బులు చెల్లించకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయంటూ.. లోన్ యాప్స్ నిర్వాహకులు హెచ్చరిస్తున్నారంటే.. వారి ఆగడాలు ఎంతవరకూ వెళ్లాయో వేరే చెప్పక్కర్లేదు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకున్న చిన్న మొత్తానికే భారీ స్థాయిలో వేధింపులు వస్తుండటంతో.. అవి తట్టుకోలేక లోన్ తీసుకున్న వారు ఉసురు తీసుకుంటున్నారు. మరో వైపు మైక్రోఫైనాన్స్ యాప్ ప్రతినిధుల ఆగడాలు పెరిగిపోతున్నాయి. డబ్బులు చెల్లించని వారిని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు ఫైనాన్స్ ప్రతినిధులు. డబ్బులు కట్టలేని పరిస్థితుల్లో.. మహిళలను పంపాలని డిమాండ్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గత కొన్ని రోజులుగా లోన్ యాప్స్ వేధింపులు అధికమౌతున్నాయి. వీరి పెట్టే ఒత్తిడి భరించేలక..కొంతమంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. లోన్ యాప్స్ నుంచి రుణాలు తీసుకుని బలవుతున్నారు. చాలామంది సామాన్యులు లోన్ తీసుకునేటప్పుడు ఎలాంటి నిబంధనలు ఒప్పుకుంటున్నారో కూడా తెలియనంతగా ట్రాప్లో చిక్కుకుంటున్నారు. బ్యాంక్ అకౌంట్లో పడిన జీతమంతా కాల్మనీ యాప్స్ దోచుకొంటుంటే ఏం చేయాలో తెలియక కన్నీరు పెట్టుకుంటున్నారు. కొంతమంది కుటుంబాల్ని సాదలేక బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఆన్ లైన్ కాల్ మనీ కేసులో పోలీసుల విచారణ కొనసాగుతోంది. మైక్రో ఫైనాన్స్ యాప్ లను రూపొందించిన యువకుడిని సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రుణాలు ఇస్తున్న ఆన్లైన్ యాప్లు డబ్బులు కట్టడం ఆలస్యమైతే మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాయి. మైక్రో ఫైనాన్స్ ఏజెంట్ల వేధింపులు తాళలేక బాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మైక్రో ఫైనాన్స్ యాప్ లో తీసుకున్న లోన్కు 50 % పైన వడ్డీ చెల్లించినట్లు భాదితులు ఫిర్యాదుచేస్తున్నారు. ఆన్ లైన్ మనీ వ్యవహారాన్ని పోలీసులు తీవ్రంగా భావిస్తున్నారు. మనీ యాప్ లను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మనీ యాప్ లు నిషేధించాలని కేంద్ర హోం శాఖ, ఐటీ శాఖ లకు తెలంగాణ పోలీస్ శాఖ లేఖ రాసింది.

## ఎవ్వరికి పట్టని వర్టికల్ గార్డెన్స్..!

హైదరాబాద్, డిసెంబర్ 22, : సిటీ బ్యూటిఫికేషన్?తో పాటు పొల్యూషన్?ను తగ్గించేందుకు నిర్మించిన వర్టికల్ గార్డెన్స్ కళ తప్పాయి. చాలాచోట్ల వీటి నిర్వహణను జీహెచ్ఎంసీ అర్బన్ బయోడైవర్సిటీ అధికారులు పట్టించుకోవడంలేదు . దీంతో ఇవి మూణ్ణాళ్ల ముచ్చటగా మారాయి. వివిధ ఏరియాల్లోని ఫ్లై ఓవర్ల పిల్లర్లకు స్టాండ్?లను అమర్చి వాటికి కుండీలను సెట్ చేసి డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో నీళ్లందిస్తూ మొక్కలను పెంచడమే వర్టికల్ గార్డెన్స్ సిస్టమ్?. మొదట్లో వీటి ఏర్పాటులో అధికారులు హడావుడి చేశారు. కొన్నాళ్ల పాటు బాగానే నిర్వహించారు. దీంతో సిటిజన్స్?ను కూడా ఆకర్షించాయి. ఐమాక్స్ థియేటర్ నుంచి ఖైరతాబాద్ వెళ్లే రూట్ లోని వర్టికల్ గార్డెన్ వద్ద జనాలు సెల్ఫీ లు దిగేందుకు ఇంట్రెస్ట్? చూపించారు. మంచి లుక్ ఉండడంతో పాటు పొల్యూషన్?తగ్గించే వీటిని మరిన్ని పెంచాల్సింది పోయి, ఉన్నవాటినే సరిగా పట్టించుకోవడం లేదు. కాంట్రాక్ట్ లు పొందిన కాంట్రాక్టర్లు వీటి నిర్వహణను సరిగా చేయడం లేదు. అధికారులు కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.సిటీలో దాదాపు 31 చోట్ల వర్టికల్?గార్డెన్స్?ఏర్పాటు చేశారు. నిర్వహణ కోసం ఒక్కో దానికి నెలకు రూ. 30 వేలు ఖర్చు చేస్తున్నారు. ఇందులో సగం కూడా అసలు ఖర్చు చేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. లక్షల్లో మెయింటెన్స్ పేరుతో ఖర్చు చేస్తున్నా చాలా చోట్ల గార్డెన్స్ లో ఖాళీ కుండీలే కనిపిస్తున్నయ్. మలక్ పేట్, బేగంపేట్, ప్యారడైజ్ ఫ్లై ఓవర్, మాసబ్ ట్యాంక్ ఫ్లై ఓవర్, తెలుగుతల్లి ఫ్లై ఓవర్, గ్రీన్ ల్యాండ్స్, పంజాగుట్ట ఫ్లై ఓవర్ల పిల్లర్లకు వీటిని ఏర్పాటు చేశారు. ఇందులో సగానికి పైగా సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. ఇకనైనా అధికారులు వీటిపై దృష్టి పెట్టి మరిన్ని వర్టికల్ గార్డెన్స్ ను ఏర్పాటు చేయాలని పర్యావరణ వేత్తలు, సిటిజన్స్?కోరుతున్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 23, డిసెంబరు 2020

# తెలంగాణ అస్తిత్వం ఏమైంది?

కేవలం ఒకే అస్తిత్వం తప్ప ఏ ఇతర అస్తిత్వాలను గుర్తించని రాజకీయాలు దేశంలోనూ, తెలంగాణలోనూ ఇవ్వాళ వేగంగా బలాన్ని పుంజుకుంటున్నాయి. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాలంటే ఉద్యమ స్ఫూర్తిని పునర్నిర్మించుకోగలగాలి. లేకపోతే ఒక సమున్నత అస్తిత్వ చరిత్ర ప్రశ్నార్థకమైపోతుంది. రాజకీయాలలో ఆర్థిక రాజకీయ భావజాలాలతో పాటు అస్తిత్వాలు బలంగా పని చేస్తున్న ఒక సామాజిక పరిణామం ఉధృతమవుతున్న సందర్భంలో తెలంగాణ సమాజమూ, విశాల భారతీయ సమాజమూ ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రసమితికి ప్రాంతీయ అస్తిత్వం ఆక్సిజన్ లాంటిది. అలాగే భారతీయ జనతాపార్టీకి హిందుత్వ ఒక బలమైన ఆధారం. అస్తిత్వాన్ని కాపాడుకోవడమనేది ఎవరైనా తమిళుల నుంచే నేర్చుకోవాలి. దాదాపు అర్ధ శతాబ్దం తమిళనాడులో తమిళ అస్తిత్వం నిలవడానికి, సమున్నతమవడానికి విస్తృత సంక్షేమ కార్యక్రమాలతో పాటు ద్రవిడియన్ సంస్కృతి పట్ల అవాజ్యానురాగాలు విశేషంగా తోడ్పడ్డాయి. అవే తమిళ రాజకీయ పార్టీలను నిలబెట్టాయి. తమిళ పార్టీల మధ్య తీవ్ర బేధాలున్నా, అవి విడిపోయినా, విభజింపబడ్డా తమిళ అస్తిత్వమే అన్ని రకాల తమిళ పార్టీలకు ప్రాణం లాంటిది. మరి తెలంగాణ విషయమేమిటి? కేవలం ఆరు సంవత్సరాలలోనే తెలంగాణ అస్తిత్వం బలహీనపడిందంటే, తెలంగాణ ప్రజలు క్రమంగా తమ అస్తిత్వం, దాని జ్ఞాపకాల నుంచి దూరమయ్యారంటే అందుకు కారణాలు ఏమై ఉంటాయి అనేది విశ్లేషించాలి. తెలంగాణ అస్తిత్వం ఇవ్వాల్టిది కాదు. దానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. తెలంగాణ జ్ఞాపకాలలో సమ్మక్క సారక్క తిరుగుబాటు, కొమరం భీం పోరాటం, భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే జరిగిన సాయుధ పోరాటం సజీవంగానే ఉన్నాయి. దొడ్డి కొమురయ్య, ఐలమ్మ, బందగీ, షోయబుల్లా ఖాన్, భాగ్యరెడ్డి వర్మ, సురవరం ప్రతాపరెడ్డిల స్ఫూర్తి తెలంగాణ చైతన్యంలో మిగిలి ఉంది. తెలంగాణ ఉద్యమాలలో వచ్చిన అద్భుత సాహిత్యముంది. నిజానికి ఈ పోరాటాల చరిత్రే ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ప్రాణవాయువులా పని చేసింది. ప్రత్యేక తెలంగాణ కోసం చివరి ఉద్యమం దాదాపు రెండు దశాబ్దాలు జరిగింది. స్వాతంత్ర్యానంతరం ఒక్క అస్సాంలో తప్పించి, అస్తిత్వం కోసం అంత పెద్ద ఉద్యమం మరెక్కడా జరగలేదు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాలు జరగలేదని కాదు కానీ ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం గ్రామీణస్థాయి దాకా విస్తరించి గ్రామ గ్రామంలో ధర్నా టెంటులు నెలల తరబడి నిర్వహించబడడం అరుదైన సంఘటనే. తెలంగాణ పౌర సమాజం ఒక అరుదైన నిర్మాణం. ఉద్యమకాలంలో ప్రధాన స్రవంతి రాజకీయాలకు బయట కవులు, కళాకారులు, రచయితలు, ప్రభుత్వ ఉద్యోగులు.. ఒక్క రంగం అని కాదు, అన్ని రంగాలలో జెఎసిలు ఏర్పడ్డాయి. ఎక్కడ చూసినా ఒక ఉత్సాహభరిత ఉద్విగ్న వాతావరణం నెలకొంది. తెలంగాణ విద్యార్థులు నిర్వహించిన పాత్ర అసాధారణమైంది. ఎంత నిర్బంధం ఉన్నా, ఉస్మానియా, కాకతీయ విద్యార్థులు లక్షల మంది చాలా క్రమశిక్షణతో కోర్టు ఆజ్ఞలకు లోబడి సదస్సులు నిర్వహించారు. అలాగే నాకు తెలిసి దేశంలో ఎక్కడ కూడా పొలిటికల్ జెఏసి ఒక విశ్వవిద్యాలయ ప్రొఫెసర్‌ని అధ్యక్షుడుగా నియమించుకోవడం జరగలేదు. ఇక జయశంకర్ ఉద్యమ సారథిగా తెలంగాణ సింబల్‌గా గౌరవింపబడ్డాడు. కాళోజీ నిర్వహించిన పాత్ర, ఆయన ఇచ్చిన స్ఫూర్తి ఎప్పుడూ స్ఫూర్తిదాయకమే. ఆరుగురు పౌరహక్కుల నాయకులు ప్రాణాలు ఇచ్చినటువంటి ప్రాంతం మరొకటి లేదు. తెలంగాణ ఒక సజీవ పౌర సమాజం అనే దానికి వేరే సాక్ష్యాధారాలు అవసరం లేదు. ఒక బలమైన అస్తిత్వంలో నుంచి తాము పుట్టామని, ఆ అస్తిత్వ ఉద్యమంలో తాము పెరిగామని, ప్రజలు తమ మీద విపరీతమైన ఆశలు పెట్టుకున్నారనే ఎరుకను తెలంగాణ రాష్ట్రసమితి అతి తొందరగా మరచిపోయింది! తెలంగాణ వస్తూనే తెలంగాణ పునఃనిర్మాణమనే స్ఫూర్తితో పాలన ప్రారంభం కావలసింది. ఒక రెండు దశాబ్దాల విజన్ డాక్యుమెంట్ ఉండవలసింది. ప్రాధాన్యతలు చాలా స్పష్టంగా నిర్వచించవలసి ఉండే. ప్రొఫెసర్ చెన్నమనేని హన్మంతరావు, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్ వివిఎస్ ప్రసాద్, ప్రొఫెసర్ రేవతి, మల్లేపల్లి లక్ష్మయ్య మొదలైన తెలంగాణ ధీమంతుల భాగస్వామ్యంతో ఒక విజన్‌ని రూపొందించవలసింది. పునర్నిర్మాణం అనే నినాదం తెలంగాణలో మారుమోగవలసింది. ఈ పునర్నిర్మాణంలో తెలంగాణ యువతను, జెఏసిలను, ఎన్‌జిఓలను, ఉద్యమానికి మద్దతు ఇచ్చిన అందరినీ భాగస్వాములు చేయవలసింది. తెలంగాణలోని ప్రతి మనిషి పునర్నిర్మాణంలో భాగస్వాములం అని భావించగలిగే వాతావరణాన్ని సృష్టించవలసింది. పునర్నిర్మాణం అనే స్వప్నం లేకపోవడంతో దెబ్బలు తిని, త్యాగాలు చేసిన వాళ్లు ఏమీ కాకుండాపోయారు. తెలంగాణ యువత చాలా ఆశయ సాధకులు. ఎంత కాదన్నా పోరాట స్ఫూర్తి ఉన్నవాళ్ళు. వాళ్ళందరూ కేవలం భద్రత కలిగిన ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయనే ఆశతో కుంచించుకుపోయారు. ఉద్యోగాలతో బాటు తాము నూతన తెలంగాణ నిర్మాణంలో కార్యకర్తలమనే ఉత్సాహం ఉండవలసింది. అలా కాక, చాలా ఉద్యోగాలు వస్తాయనే ఆశ కల్పించడంతో, లక్షల మంది యువత సర్వీస్ కమిషన్ ప్రకటన వస్తుందని పరీక్షల కోసం సన్నద్ధం కావడంలో మునిగిపోయారు. ఈ పరీక్షకు టివిలో లెక్చర్ ఇస్తే వాటి ముందు కూర్చుని వేలాది మంది నోట్స్ రాసుకున్నారు. హైద్రాబాద్‌లోని ప్రతి లైబ్రరీలో వందల మంది యువత పరీక్షల కోసం చదువులో పడిపోవడంతో వాళ్లు దాదాపు తెలంగాణ అస్తిత్వాన్ని పూర్తిగా మరచిపోయారు. పోనీ ఆ ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా అంటే గత ఆరు సంవత్సరాలలో 30వేల ఖాళీలు భర్తీ చేశామంటున్నారు. అంటే, సంవత్సరానికి ఐదు వేల చొప్పున సర్వీస్ కమిషన్ నియామకాలు చేసింది. తీవ్ర నిరాశకు గురైన తెలంగాణ యువత ఏమీ తోచని స్థితిలో పడిపోయారు. ఇప్పుడు వాళ్ళ దగ్గర తెలంగాణ అస్తిత్వం గురించి మాట్లాడడమే కష్టమైపోయింది. ఇతర ఏ రాజకీయాలకైనా మద్దతు ఇచ్చే యువతగా మారిపోయారు. ప్రజాస్వామ్య సంస్కృతి తెలంగాణకు మరో గర్వకారణం. దేశంలో ఎక్కడా లేనంత సంఖ్యలో ప్రజాస్వామ్య వాదులు అన్ని రంగాల్లో ఉన్నారు. మాలాంటి వాళ్ళం దేశంలో ఎక్కడకు వెళ్ళినా ఈ అంశం ప్రస్తావించి గర్వపడే వాళ్ళం. ఆ సంస్కృతి మీద తెలంగాణలో పెద్ద దాడే జరిగింది. తెలంగాణ ఉద్యమానికి నీరు పోసి పెంచిన ఇందిరాపార్క్ వేదికను రద్దు చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి తాళాలు వేశారు. ఉమ్మడి రాష్ట్ర నిర్బంధ సంస్కృతి మరింత ఉధృతంగా తెలంగాణకు వచ్చేసింది. జయశంకర్ నాతో 'మన ముఖ్యమంత్రి, మన హోంమంత్రి అందరూ అందుబాటులో ఉంటారు' అని పదే పదే అనేవాడు. ఇప్పుడు మంత్రులు కలవరు, కలిసినా నిస్సహాయులమని తేల్చి చెబుతున్నారు. కనీసం ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నంత అందుబాటులో కూడా వీళ్ళు లేకుండా పోయారు. ఇక ఇది మన తెలంగాణ, వీళ్ళంతా మా వాళ్ళు అని ఉద్యమంలో పాల్గొన్న వాళ్ళు ఎలా భావిస్తారు. ఉద్యమంలో కీలక పాత్ర నిర్వహించిన కోదండరాంను కదలనివ్వకుండా మెదలనివ్వకుండా చేశారు. తెలంగాణ ఉద్యమానికి నిజాయితీగా, ఏం ఆశించకుండా మద్దతు ఇచ్చిన దాదాపు 70 మందిపై ఉపా కేసులు పెట్టారు. ఇట్లా గతంలో ఎప్పుడూ జరగలేదు. భవ్య తెలంగాణను స్వప్నించిన వరవరరావును అరెస్టు చేశారు. ఆయన ఆరోగ్యం దయనీయంగా ఉందని, తెలంగాణ ప్రభుత్వం కొంత చొరవ తీసుకోవాలని వందలాది కవులు, కళాకారులు, రచయితలు, విద్యావంతులు, జర్నలిస్టులు దాదాపు అన్ని వర్గాలవారూ విజ్ఞప్తి చేసినా ఉలుకు పలుకు లేదు. అదే జార?ండ్‌లో స్టాన్‌స్వామిని అరెస్టు చేస్తే అక్కడి ముఖ్యమంత్రి, హోంమంత్రి బహిరంగంగా అభ్యంతరం చేయడమే కాక టీవీ ఛానెల్స్ ప్రత్యక్ష ప్రసారాలలో పాల్గొని ఖండించారు. తెలంగాణ వస్తే విద్యా, వైద్య రంగాలకు పూర్వవైభవం వస్తుందని ఆశించాం. గతంలో ఎన్నడూ లేని దీనస్థితిలోకి ఈ రంగాలు దిగజారాయి. విశ్వవిద్యాలయాలు వికాసం చెంది విలసిల్లి ఉంటే తెలంగాణ పరిస్థితి ఇలా పరిణమించేది కాదు. తెలంగాణ సిద్ధిస్తే ఉస్మానియా యూనివర్సిటీ, ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు మునుపటి ప్రశస్తి లభిస్తుందని, అవి తెలంగాణ అస్తిత్వానికే గౌరవప్రదమైన చిహ్నాలుగా అభివృద్ధి చెందుతాయని ఉద్యమకాలంలో ఆశించాం. అన్నిటికి మించి సాంస్కృతిక రంగంలో బాగా దెబ్బతిన్నాం. తెలంగాణకు గర్వకారణమై ఈ ప్రాంతాన్ని ఉర్రూతలూగించిన పాటలు ఏమయ్యాయి? తెలంగాణ అస్తిత్వాన్ని అద్భుతంగా పలికించిన అందెశ్రీ 'జయ, జయహే తెలంగాణ' పాట ఏమయ్యింది? అందెశ్రీ గేయం ప్రతి స్కూల్లో, ప్రతి సదస్సులో పాడించవలసింది. అందెశ్రీని మా గ్రామానికి తెలంగాణ వచ్చిన కొత్తలో తీసుకెళితే స్కూలు పిల్లలు, జూనియర్ కాలేజి విద్యార్థులు ఎంత ఉత్సాహంతో ఆ పాట పాడారో ఆ స్ఫూర్తిని కొనసాగించవలసింది. గోరటి వెంకన్న, గద్దర్, జయరాజ్, నందిని సిద్ధారెడ్డి లాంటి కవుల పాటలు ఏవీ? కంచుకంఠంతో మాట్లాడే దేశపతి శ్రీనివాస్ ఏమయ్యాడు? ఆర్థికవ్యవస్థ దెబ్బ తింటే కోలుకోవచ్చు, రాజకీయాలను సరిదిద్దవచ్చు కాని 'సాంస్కృతికంగా ప్రత్యేక గుర్తింపు'ను కోల్పోతే జాతికి భవిష్యత్తు ఉండదని జయశంకర్ పదే పదే ప్రతి సభలో అలసట లేకుండా చెప్పేవాడు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన పెద్ద మనుషులు తెలంగాణ అంటే గర్వపడి పులకించి పోయేవాళ్లు కాదు. పునర్నిర్మాణం చేసి చరిత్రపుటల్లో నిలిచిపోదాం అనే చారిత్రక స్పృహ ఉన్నవాళ్లు కాదు. తెలంగాణ భూములను ప్రేమించారు కానీ, తెలంగాణ ప్రజలను కాదు. భూములు, గుట్టలు, చెట్లు ఎక్కడ ఉన్నాయి, ఆ వ్యాపారం ఎలా చేద్దాం అని ఆలోచించే వాళ్లే చాలామంది ఉన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం దారిలో వెళ్తుంటే అందమైన చిన్న గుట్టలున్నాయి. శిలలు మనుషులు అమర్చినట్టుగా ఉంటాయి. వీటి అందం గురించి కలాం తన ఆత్మకథలో పేర్కొన్నారు. తెలంగాణ వచ్చిన మరునాడే ఎవరో మహిళ 'ఈ గుట్టలు నావి' అనే బోర్డు పెట్టేసింది. వీళ్లంతా అవకాశమొస్తే వేరే పార్టీలోకి దూకేవాళ్లే. సరే, తెలంగాణ రాష్ట్ర సమితికి ఇంకా మూడేళ్ల సమయ ముంది. ఈ మూడేళ్లలో ఈ దిశలో ఏమైనా చేస్తారా అనేది వాళ్ల ఇష్టం. కేవలం ఒకే అస్తిత్వం తప్ప ఏ ఇతర అస్తిత్వాలను గుర్తించని రాజకీయాలు దేశంలోనూ, తెలంగాణలోనూ ఇవ్వాళ వేగంగా బలాన్ని పుంజుకుంటున్నాయి. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాలంటే ఉద్యమ స్ఫూర్తిని పునర్నిర్మించుకోగలగాలి. లేకపోతే ఒక సమున్నత అస్తిత్వ చరిత్ర ప్రశ్నార్థకమైపోతుంది.

# కార్పొరేట్ బ్యాంకులతో 'ఆర్థిక' హాని

పారిశ్రామిక సంస్థలకు పెట్టుబడులు కావాలి. వాటి యాజమాన్యంలో బ్యాంకులు ఉంటే సునాయాసంగా డిపాజిట్ల రూపంలో పెట్టుబడులను సమకూర్చుకుంటాయి. ఆ డబ్బులను స్వంత కంపెనీలలోకి మళ్ళించటం సహజ ప్రక్రియ. పరిశ్రమ దివాలా తీస్తే బ్యాంకు దివాలా తీయక తప్పదు. ఈ దివాలా ప్రభావం పరిశ్రమ మీద పడుతుంది. ఈ గొలుసుకట్టు పరిణామాలలో మొదటి బాధితుడు బ్యాంకులో డబ్బులు దాచుకున్న సామాన్య డిపాజిట్‌దారుడు. అసలు బాధితులు పన్నులు కట్టే సామాన్యపౌరులు. అప్పులు తీసుకునే అనివార్యత ఉన్న కంపెనీల ఆధ్వర్యంలో అప్పులు ఇచ్చే సంస్థలు ఉండవచ్చునా? బ్యాంకులు ఏర్పాటు చేసేందుకు కార్పొరేట్ సంస్థలకు అనుమతి ఇవ్వాలన్న ప్రతిపాదన పై ప్రశ్నను అనివార్యం చేసింది. భారతీయ బ్యాంకింగ్ రంగంలో ముంచుకురానున్న విపత్కర పరిణామాలను అది సూచిస్తోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ అంతర్గత కార్యాచరణ బృందం ఒకటి ఇటీవల 'బ్యాంకింగ్ నియంత్రణ చట్టం-%-- %1949'కు కొన్ని కీలక సవరణలు సూచించింది. కార్పొరేట్ పారిశ్రామిక సంస్థలు స్వంతంగా బ్యాంకులు నెలకొల్పుకునేందుకు అనుమతించాలనేది ఆ సవరణలలో ప్రధానమైనది. బ్యాంకుల ఏర్పాటుకోసం కార్పొరేట్ కంపెనీలకు లైసెన్సులు ఇస్తే పారిశ్రామికసంస్థలకు పెట్టుబడుల లభ్యత పెరుగుతుందని, బ్యాంకింగ్‌సంస్థల మేనేజ్‌మెంట్ మెరుగుపడుతుందని రిజర్వ్‌బ్యాంక్ అంతర్గత కార్యాచరణ బృందం భావించింది. ఈ సూచనలు అమలైతే దేశీయ కార్పొరేట్ దిగ్గజాలు భవిష్యత్తులో బ్యాంకింగ్‌రంగంలో ప్రధానశక్తులుగా మారతాయనడంలో సందేహం లేదు. బ్యాంకులను అవి తమ ఆదాయవనరుగా మార్చుకోవడం ఖాయం. మరి డిపాజిటర్ల డబ్బులకు భద్రత ఉంటుందా? ఆర్బీఐ కమిటీ చేసిన ప్రమాదకరమయిన ప్రతిపాదనలు మధ్యతరగతి ప్రజల పొదుపు మొత్తాలను ముప్పులో పడేస్తాయి, దేశ ఆర్థికవ్యవస్థకు తీవ్ర హాని కలిగిస్తాయి. రిజర్వుబ్యాంకు పర్యవేక్షణ లోపాలు, కార్పొరేట్‌సంస్థల అనుకూల ప్రభుత్వ విధానాల వల్ల మొండిబాకీలు పెరగడం, అవినీతి మితిమీరడం వల్ల బ్యాంకులు కుంటుతున్నాయి. అయినా ప్రస్తుతం రైతులకు, చిరువ్యాపారులకు, మధ్యతరగతి ప్రజలకు కొంతవరకయినా రుణాలివ్వక తప్పడంలేదు. ఈ వెసులుబాటును కూడా సామాన్యప్రజలకు దక్కకుండా చేయాలని కార్పొరేట్ కుబేరులు ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో కార్పొరేట్ కంపెనీలకు బ్యాంకు లైసెన్సులు ఇవ్వాలని ఆర్బీఐ బృందం సూచించడం అన్యాయం. మొండిబాకీలు పెరిగి, బ్యాంకులు దివాళా తీయటంవల్ల డిపాజిట్ చేసుకున్న సామాన్యప్రజలు తమ కష్టార్జితాన్ని కోల్పోతున్నారు. డిపాజిట్‌దారులను ప్రభుత్వం కాపాడక తప్పడం లేదు. ప్రభుత్వం రిజర్వ్‌బ్యాంకు ద్వారా జోక్యం చేసుకోవలసివస్తున్నది. ఆర్‌బిఐ జోక్యం అంటే దివాలా బ్యాంకులను ప్రభుత్వ బ్యాంకులలో కలుపుకోవటమే! దివాలా తీయటానికి కారణమయిన అప్పులన్నీ ప్రభుత్వబ్యాంకు భరించాలి. అంటే ప్రజలు, ముఖ్యంగా పన్నులు కట్టేవాళ్లు భరించాలి. దివాలా తీసే బ్యాంకులు పెరిగే కొద్దీ, పొదుపు చేసుకున్న డిపాజిటర్ల డబ్బులకు క్రమేపీ వడ్డీరేట్లు తగ్గిస్తున్నారు. 2018 మార్చి నాటికి భారతీయ బ్యాంకుల మొండిబాకీలు 9.62 ట్రిలియన్ రూపాయలు. అందులో 7.04 ట్రిలియన్ రూపాయలు, అంటే 73.2 శాతం కార్పొరేట్ కంపెనీల బాకీలే అన్నది గమనార్హం. రాజకీయ అవసరాల కోసం పెద్దవారి బాకీలను రద్దు చేస్తున్నారు. సామాన్య రైతు అప్పు కట్టకపోతే ఆత్మహత్య చేసుకునేదాకా వెంటపడుతున్నారు! కార్పొరేట్ సంస్థలకు, -బ్యాంకులకు మధ్య ఉన్న గీతను ప్రభుత్వం కాపాడలేకపోతున్నది. పెట్టుబడిదారీ దేశాలన్నిటిలో కార్పొరేట్లను కట్టడి చేయలేక, వాటి స్వంత బ్యాంకులకు లైసెన్సులు ఇవ్వకుండా దూరంగా ఉంచారు. ఈ కార్పొరేట్ బ్యాంకులు దివాలా తీసినా, వాటిని నడుపుతున్న కంపెనీలు దివాలా తీసినా మొత్తం ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది. కార్పొరేట్ వ్యాపారసంస్థలు స్వంత బ్యాంకులు నడపడం అంటేనే చాలా ఆందోళన కలిగిస్తుంది. సామాజిక బాధ్యతను విస్మరించే కార్పొరేట్ కంపెనీల చేతిలో ప్రజల ధనాన్ని ఉంచాలనడం పెనుప్రమాదాన్ని సూచిస్తున్నది. గత కొద్ది సంవత్సరాలలో కనీసం 15- నుంచి 20 లక్షల కోట్ల రూపాయల వరకు కార్పొరేట్ పారిశ్రామిక వర్గాలు బాకీపడ్డాయి. ఇందులో ఎక్కువ భాగం కావాలని ఎగ్గొట్టారు. (willful defaultors) ఎల్లపుడూ ధనదాహంతో ఉండే కార్పొరేట్, పారిశ్రామిక సంస్థలకు తమ అధీనంలో ఉండే బ్యాంకులో నుంచి ధనాన్ని దారిమళ్ళించటం వెన్నతోపెట్టిన విద్య. రాజకీయనాయకుల అండ మరింత తెంపరితనానికి దారితీస్తుంది. ప్రభుత్వానికి కార్పొరేట్ పెద్దలకు మధ్య ఒక అపవిత్రబంధం బలంగా ఉండటం వల్లే పలు బ్యాంకులు దివాలా తీశాయి. గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్, యెస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, లక్ష్మీవిలాస్ బ్యాంక్ పరిణామాలే అందుకు నిదర్శనాలు. ఈ బ్యాంకుల దివాళాతో పాఠాలు నేర్చుకోరా? 1969లో 14 ప్రైవేటు బ్యాంకుల జాతీయాకరణ ముందున్న పరిస్థితిని గుర్తుతెచ్చుకుంటే రాబోయే రోజులలో కార్పొరేట్ బ్యాంకులు ఏంచేస్తాయో ఊహించవచ్చు. స్వంత ప్రయోజనాలను పెంచుకోవటానికే ఆనాటి బ్యాంకులు పనిచేశాయి. వ్యవసాయం చేసుకునే రైతులకు 2 శాతం అప్పులు కూడా ఇవ్వలేదు. గొర్రెలు, బర్రెలు, ట్రాక్టర్ల కొనుగోలుకుబీ చేతివృత్తిదారులకు, మహిళలకుబీ చదువులకు, వాహనాల కొనుగోలుకుబీ చిన్న పరిశ్రమలకు వ్యాపారరుణాలు బ్యాంకులను జాతీయం చేసిన తరువాతనే అందుతున్నాయి. గ్రామీణప్రాంత ప్రజలకు, సమాజంలోని బలహీనవర్గాలకు కొంతవరకయినా సంస్థాగత రుణాలు అందుబాటులోకి వచ్చాయి. ఎన్నిలోపాలున్నా ప్రభుత్వబ్యాంకులు కాబట్టి కొంతలోకొంత అవసరానికి స్వల్ప ఆదాయపరులకు అప్పులు లభిస్తున్నాయి. బ్యాంకుల కుంభకోణాలను, వైఫల్యాలను, అవినీతిని నివారించి బ్యాంకింగ్ వ్యవస్థకు స్థిరత్వాన్ని కల్పించి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు చేయూతనిస్తామనే వాగ్దానంతో బ్యాంకుల జాతీయాకరణ జరిగింది. తత్ఫలితంగా సమాజంలో పలు ప్రగతిశీల మార్పులు జరిగాయనేది ఎవరూ కొట్టివేయలేని వాస్తవం. కార్పొరేట్ కంపెనీలు ప్రజల సొమ్ముతోనే వ్యాపారాలు చేస్తాయి. స్వంత పెట్టుబడితో వ్యాపారాలు చేయటం చాలా అరుదు. ప్రజల నుంచి నిర్దిష్ట పనులకు తీసుకున్న పెట్టుబడులు ఆయా పనులకు వినియోగించటం ఉండదు.

ఇష్టమొచ్చిన రీతిలో పెట్టుబడులు పెట్టి ప్రజలను ముంచిన ఉదాహరణలు అనేకం ఉన్నాయి కనుక, బడా కార్పొరేట్ సంస్థలను బ్యాంకులకు దూరంగా ఉంచకపోతే అవి మొత్తం ఆర్థిక వ్యవస్థనే మింగేస్తాయి. ఈ విషయాన్ని మరింత వివరంగా చూద్దాం. పారిశ్రామిక సంస్థలకు పెట్టుబడులు కావాలి. వాటి యాజమాన్యంలో బ్యాంకులు ఉంటే సునాయాసంగా డిపాజిట్ల రూపంలో పెట్టుబడులను సమకూర్చుకుంటాయి. ఆ డబ్బులను స్వంత కంపెనీలలోకి మళ్ళించటం సహజ ప్రక్రియ. పరిశ్రమ దివాలా తీస్తే బ్యాంకు కూడా దివాలా తీయక తప్పదు. మొండిబాకీలు నిరర్థక ఆస్తులయి బ్యాంకు దివాలా తీస్తుంది. బ్యాంకు దివాలా ప్రభావం పరిశ్రమ మీద పడుతుంది. ఈ గొలుసుకట్టు పరిణామాలలో మొదటి బాధితుడు బ్యాంకులో డబ్బులు దాచుకున్న సామాన్య డిపాజిట్‌దారుడు. తరువాత ఉద్యోగాలు కోల్పోయే బ్యాంకు ఉద్యోగులు, అసలైన బాధితులు పన్నులు కట్టే సామాన్యపౌరులు. అటువంటి లావాదేవీల చరిత్రంతా వినాశకరమైనదే. అప్పులు తీసుకునేవారే బ్యాంకు స్వంతదారు అయితే, డిపాజిట్ల ద్వారా ధనం దాచుకున్న సామాన్యుల పరిస్థితి అతి దారుణంగా మారుతుంది. పారిశ్రామిక, బ్యాంకింగ్ సంస్థలు కలవకూడదనీ, రెండూ విడివిడిగా ఉండాలనేది ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్న సూత్రం. అమెరికాలో సైతం రెండు వ్యవస్థలను విడివిడిగానే ఉంచారు. పారిశ్రామికసంస్థలపై అనేక ఆంక్షలు విధిస్తున్నారు. అప్పు తీసుకునే వారి చేతులలోనే అప్పులు ఇచ్చే సంస్థలు ఉండకూడదు. (%దీశీతీతీశీషవతీ ఝఱఅశీ ఎవ్ ష్త్రవ శ్రీవఅఉవతీ%). పారిశ్రామికవేత్తలు బ్యాంకు పెట్టుకుంటే వచ్చే ప్రమాదం ఇదే. బ్యాంకులను జాతీయం చేయకముందు మన దేశ బ్యాంకుల చరిత్ర ఇలానే ఉంది. కంపెనీ ప్రయోజనాలకు అనుగుణంగా బ్యాంకు ఫండ్స్‌ను ఉపయోగించుకున్నారు. రకరకాల పేర్లతో ఉన్న తన కంపెనీలకు, తన బినామీదారులకు, ఆశ్రిత పెట్టుబడిదారులకు బ్యాంకు నిధుల పందేరం జరిగింది. '%జశీఅఅవష్ఠివ శ్రీవఅఱఅస్త్ర%' (తన వారికి అప్పులు ఇవ్వడం. తన చొక్కా జేబులో ఉన్న డబ్బును తన చొక్కాకే ఉన్న మరొక జేబులోకి మార్చడం లాంటిది) జరిగింది. ఆర్బీఐ అంతర్గత బృందం సూచనలను ఆర్థికవేత్తలు, ప్రజాహిత మేధావులు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. 'నక్కలను కోళ్ళకు కాపలా ఉంచాలని ఆర్‌బిఐ వర్కింగ్ గ్రూప్ సిఫార్సు చేసింద'ని సెబి నిపుణుడు హేమేంద్ర హజారీ వ్యాఖ్యానించారు. పర్యవేక్షణ సరిగ్గా లేని పరిస్థితులలో కార్పొరేట్లకు బ్యాంకులకు లైసెన్స్ ఎట్లా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. కార్పొరేట్ కంపెనీలు బ్యాంకులు పెట్టడానికి అనుమతి ఇవ్వాలనే ప్రతిపాదన పిడుగుపాటులా అనిపించిందని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్, మాజీ డిప్యూటీ గవర్నర్ విరల్ ఆచార్య వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక రంగం బలహీనంగా ఉన్న సమయంలో ఇలాంటి ప్రతిపాదనలు అనర్థదాయకమని వారు విమర్శించారు. శంకర ఆచార్య, విజయ కేల్కర్, అరవింద్ సుబ్రమణియన్ సంయుక్తంగా రాసిన ఒక వ్యాసంలో 'పారిశ్రామిక సంస్థలకు స్వంత బ్యాంకులను అనుమతించటం ఆర్థికవృద్ధిని, ప్రజాస్వామ్యాన్నీ దెబ్బతీయడమే' అని స్పష్టం చేశారు. కార్పొరేట్లకు బ్యాంకుల లైసెన్సులు ఇవ్వడం అంటే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి బాటలు వేయడమేనని ప్రపంచబ్యాంకు మాజీ ప్రధాన ఆర్థికవేత్త కౌశిక్ బసు అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం పెరిగే కొద్దీ బ్యాంకులన్నిటినీ కార్పొరేట్ కంపెనీలే స్వంతం చేసుకుంటాయి. మన స్వాతంత్ర్యం, జాతీయ సార్వభౌమత్వం దెబ్బతినటమే కాక రైతాంగం, చిన్న ఉత్పత్తిదారులు, చిరువ్యాపారులు రుణసౌకర్యం లేక కష్టాలపాలవుతారు. కార్పొరేట్ అధిపతుల వద్ద అనూహ్యమైన సంపద పోగుపడుతుంది. పెట్టుబడి పోగుపడే ప్రక్రియ వేగవంతమయి అసమానతలు పెరిగి దారిద్ర్యం తాండవిస్తుంది. ఆర్బీఐ ప్రతిపాదనలు వాస్తవం దాలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు ప్రభుత్వ ఆలోచనకు వ్యతిరేకంగా బ్యాంకింగ్‌రంగంలోకి కార్పొరేట్ సంస్థల ప్రవేశానికి అనుమతి ఇచ్చే ప్రభుత్వ యోచనను ప్రజలు ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# చెరువులను కాపాడాలి:కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ : ప్రజాపాలన : రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బాలాపూర్ నివాసి అయిన బిజెపి సీనియర్ నాయకుడు కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ సింగిల్విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి బాలాపూర్ పరిధిలో ఉన్న ముఖ్య చెరువుల ను ఆదుకోవాలి నీ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో ఉన్న అర్బన్ ప్రాంతంలో యావత్ ప్రజలు గతంలో కురిసిన భారీ వర్షాల అతివృష్టి వరదల ప్రవాహం వల్ల లక్షలాది ప్రజలు సర్వస్వం కోల్పోయారు. ప్రజలకు అందించే సాయం లో గాని టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బాలాపూర్ మండలం లో ప్రాముఖ్యంగా ఒకవైపు బురాన్ ఖాన్ చెరువు, మరోవైపు గుర్రం చెరువు ఈ రెండింటి ప్రాముఖ్యతను గుర్తించడంలో బడంగ్పేట్, జల్పల్లి టిఆర్ఎస్ పాలకవర్గాలు మజ్లీస్ తో కలిసి ఆ రెండు చెరువులో ఉన్న నీళ్లను బయటికి తోడడం ఎంతవరకు సమంజసమని భారతీయ జనతా పార్టీ తరఫున ప్రశ్నించారు.....? దిగువ ఉన్న ప్రాంతాల్లో ఎఫ్ టి ఎల్ ప్రదేశాల్లో కట్టుకున్న ఇండ్లు వారు బడుగు బలహీన ప్రజలు హస్తవ్యవస్థలు పడుతున్నారు. మత్స్యకారులు, రైతులు అసోసియేషన్ సంఘాలు దిగు ప్రాంతాల ప్రజలు అందరూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. టిఆర్ఎస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీ వారికి ఈ రెండు చెరువులో నీళ్ళు బయటికి వెళ్తున్న పట్టించుకుని నోరు మెదలకుండా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడైనా ప్రభుత్వాలు పట్టించుకోని రెండు చెరువులో నీళ్ళు బయటికి వదలకుండా ఉండేటట్లు చేయాలని అన్నారు. 50 సంవత్సరాలకు ఇప్పుడు చెరువుల్లో కుంటల్లో నీళ్ల నిండుగా ఉండి రైతన్నలకు, బెస్త వాళ్లకు, ఆహ్లాదకరంగా అలరారుతూ ఉంటుంది అని కొనియాడారు. రెవిన్యూ అధికారులను ఎందుకు... చెరువులో నుంచి నీళ్లను బయటికి వదులుకున్నారని ప్రశ్నిస్తే....? కోర్టు ఆర్డర్ ఇచ్చిందని చెప్పడం. అది ఎంతవరకు సమంజసమని చెరువులో నుంచి నీళ్లు బయటికి పంపడానికి టిఆర్ఎస్ మత శక్తులను మెప్పు పొందటానికి ఈ విధంగా జరుగుతుందని ప్రజలు భావిస్తూ ఆగ్రహంతో చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడున్న చెరువుల్లో నీళ్లు బయటికి పోకుండా ఆపాలని లేకుంటే ప్రజలే ప్రభుత్వానికి బుద్ధి చెప్పి, తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వానికి సమాధి కట్టే అవకాశం దగ్గర్లో ఉందని అన్నారు.



## కాలనీవాసులకు కార్పొరేటర్ ఎల్లప్పుడూ వెనువెంట

బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ కార్పొరేటర్ ఆదర్శంగా నిలిచిన కాలనీ వాసులకు ఆ డివిజన్ లోని సాయి బాలాజీ నగర్ , సీతా హోమ్స్ కాలనీలో మంచినీళ్ల పైపు లైను వేయడం జరిగింది. కాలనీ ప్రెసిడెంట్ బాలకిషన్ ఆధ్వర్యంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరూ దగ్గర ఉండి పనులు చేస్తున్న సిబ్బందితో నాణ్యత ప్రమాణాలు తప్పక వాడుతూ , అదేవిధంగా కాలనీలో ఉన్న వీధులన్నీ సుందరీకరణ గా మార్చుకోవడానికి అన్ని విధాలా కృషి చేస్తున్నారు. కాలనీవాసులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పైప్ లైన్ లో గాని నాణ్యత ప్రమాణాలు గాని ఎప్పటికప్పుడు స్థానిక కార్పొరేటర్ కు తెలియపరుస్తున్నారు. ఏ సమస్యలైన కార్పొరేటర్ అందుబాటులో ఉన్నందుకు కాలనీ వాసులందరూ ధన్యవాదాలు తెలిపారు. పిలిస్తే పలికే కార్పొరేటర్ పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పనులు చేసే సిబ్బంది, కాలనీ ప్రెసిడెంట్ బాలకిషన్, సూర్యనారాయణ, కె నరసింహులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## జగిత్యాల నియోజక వర్గంలో పర్యటించిన - ఎంపీ అర్వింద్



జగిత్యాల/సారంగాపూర్,/ రాయికల్ డిసెంబర్ 22 (ప్రజాపాలన): రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సారంగాపూర్ మండలం లచ్చక్కపెట్ పెంబట్ల కోనపూర్ పోశంపేట్ రేచపల్లి సారంగాపూర్ లక్ష్మీదేవి పల్లి గ్రామాల్లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజలు చేసి బిజెపి పార్టీ జెండలను ఆవిష్కరించారు. పెంబట్ల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ 9వ వార్డ్ మెంబర్ మోదిగం మంగ బిజెపిలో చేరారు. అనంతరం సారంగాపూర్ లో విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల పక్షాన శాపంగా మారారని ఎంపీ ఎద్దేవా చేశారు. రైతులకు మద్దతు ధర రోడ్డుపై రైతులు బైఠాయించి నిరసనలు ధర్నాలు చేసిన పట్టించుకునే పాపాన పోలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు జెఎన్ వెంకట్ బాగోజి భాస్కర్ జిల్లా దిశ కమిటీ సభ్యుడు సారంగాపూర్ మండల అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పలు డివిజన్ లో దశల వారీగా మరమ్మత్తులు





బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 16 వ డివిజన్ ల లో సీసీ రోడ్డు, మరియు 14వ డివిజన్లో డ్రైనేజ్ పనులను కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.... బాలాపూర్ నుండి కొత్తపేట వెళ్లే రోడ్డు వాహన దారులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరలోనే కొంతమానుకుంట చెరువు కట్టను సుందరంగా తీర్చిదిద్దేనందుకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం సహకారంతో పనులను చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ ఎర్ర మహేశ్వరి జైహింద్ మాట్లాడుతూ..... గత వర్షాల వల్ల రోడ్లు గుంతలు పడిన కాలనీవాసులు అందరికీ ఎన్నికల సమయంలో మాట ఇచ్చిన ఇప్పుడు నిరూపించుకుంటున్నారు ప్రతి సమస్య తీరుస్తాను హామీ ఇచ్చారు. అదేవిధంగా 14 వ డివిజన్లోనీ వెంకటాపూర్ లో పలు కాలనీలు అంతర్గత డ్రైనేజీ పైప్లైన్ ప్రారంభించి, వివిధ కాలనీలో సందర్శించిన మేయర్, అక్కడ ఉన్న కాలనీవాసులు అందరిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ మంచినీటి సమస్య ను మేయర్ దృష్టికి తీసుకురావడంతో అక్కడి నుంచే వెంటనే అధికారులతో ఫోన్లో మాట్లాడి సత్వరమే ఇక్కడున్న మంచినీళ్లు సమస్యను పరిశీలించాలని వారికి తెలిపారు. వెనువెంటనే ఆ సమస్య పూర్తిగా కావాలని ఆదేశించారు. కాలనీ వాసులతో సమస్యను అప్పటికప్పుడు తీరుస్తున్న తీరు చూసి మేయర్ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు కాలనీవాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బడంగ్పేట్ నగరపంచాయతీ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఎర్ర మహేశ్వరి జైహింద్, ఉద్యమకారుడు జెనిగ కొమరయ్య యాదవ్, స్థానిక కార్పొరేటర్ జెనిగా భారతమ్మ, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, మహేందర్ ,రాజు, కో ఆప్షన్ సభ్యులు రఘునందన్ చారి, టిఆర్ఎస్ నాయకులు పొన్నాల రాజేందర్, శ్రీశైలం, సునీత, లావణ్య, బాలమణి కాలనీవాసులు అభిమానులు టిఆర్ఎస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న ప్రత్యేక కార్యదర్శి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాపాలన డిసెంబర్22 : భద్రాచలం లో వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెలంగాణ రాష్ట్రం ఎన్నికల ప్రత్యేక కార్యదర్శి ఇ. శ్రీధర్ కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. మంగళవారం నాడు ఉదయం స్వామివారి దర్శనానికి వచ్చిన ఎన్నికల ప్రత్యేక అధికారి ఇ.శ్రీధర్ కుటుంబ సభ్యులకు దేవస్థానం ఈ. ఓ శివాజీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లక్ష్మీ తాయారమ్మ అమ్మవారిని,ఆంజనేయస్వామి వారిని దంపతులు ఇరువురు దర్శించుకున్నారు.అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు జరిపి స్వామివారి విశిష్టత వారికి తెలిపారు. తీర్థ- ప్రసాదాలు అందించి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.రమాదేవి, తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ , ఏ.టి. డబ్ల్యూ.ఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు వివిధ రంగాలలో స్వయం ఉపాధి శిక్షణలో పాల్గొన్న ఎస్పీ సింధుశర్మ



జగిత్యాల, డిసెంబర్ 22 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లాలోని విరుపక్షి గార్డెన్ లో ఏర్పాటు చేసిన మహిళలకు వివిధ రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ సిందూశర్మ హాజరై మాట్లాడుతూ 18 నుండి 50 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలు మరియు నిరుద్యోగ యువతీ యువకులకు ముఖ్యంగా గృహిణీలకు అనగా పిసిలు మరియు హోంగార్డ్ అధికారుల కుటుంబ సభ్యులకు శిక్షణ మరియు ఉపాధి కల్పించుటకై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మహిళలు ఇంటి వద్దనే ఉండి స్వయం ఉపాధి పొందుట గురించి జ్యూట్ బ్యాగుల తయారీపై జ్యూట్ అండ్ క్రాఫ్ట్ జనపనారతో తయారు చేసే సాంకేతిక దుస్తులు తయారీ శిక్షణ మగ్గంవర్క్ మిషన్ ఎంబ్రయిడరి సానిటరీ నాప్కిన్స్ సబ్బుల తయారీ సర్ఫ్ ఖాది తినుబండారాలు ఫినాయిల్ తయారీ తదితర రంగాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఏఎస్పీ సురేష్ కుమార్ డీఎస్పీలు వెంకటరమణ గౌస్ బాబా ప్రతాప్ హైఫ్యాషన్స్ ఎండి పవన్ కుమార్ పోలీస్ సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22, ప్రజాపాలన:గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి అభివృద్ధి పనులపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరతగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి జిల్లా ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాభివృద్ధి దిశగా పల్లె ప్రగతి కార్యక్రమం ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో గ్రామాల పరిధిలో డంపింగ్ యార్డు, వైకుంఠధామం (శ్మశానవాటిక) తప్పనిసరిగా ఉండేందుకు అవసరమైన కార్యచరణతో ప్రణాళికబద్ధంగా పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రతి మండలంలో నర్సరీ ఏర్పాటు కోసం కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయడంతో పాటు మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించాలని పేర్కొన్నారు. కంపోస్ట్ షెడ్స్ ఏర్పాటుతో పాటు నిర్వహణ సమర్ధవంతంగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, ప్రత్యేక అధికారులు, ఏ.పి.ఓ.లు, నంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మడుపల్లి నందు ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



మధిర, డిసెంబర్ 22, ప్రజాపాలన :గణిత మేధావి,అనేక నూతన ఆవిష్కరణలకు మూలం అయినటువంటి సిద్ధాంతాలు సృష్టికర్త లిశ్రీనివాస రామానుజన్ 133వ పుట్టినరోజులి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి నందు పాఠశాల లిఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ నాగూర్ వలిలి మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితం యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు గణితంలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీని పాఠశాల గణిత ఉపాధ్యాయులు లిబూసా కోటేశ్వరరావులి నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తోట నరసింహారావు, బీమిని రాణి, వంకాయలపాటి వెంకటేశ్వరరావులి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ప్రధాన కార్యదర్శి సన్మానించిన జిల్లా అధ్యక్షులు



పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 22 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులను మంగళవారం ఘనంగా సన్మానించారు.నూతనంగా ఎన్నికైన జిల్లా యూత్ కాంగ్రెస్ కమిటీలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనిని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అంజనిని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ యువజన విభాగంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.ఈ సందర్భంగా అంజనిమాట్లాడుతూ తనపై నమ్మకంతో పెట్టిన ఈ బాధ్యతను వమ్ము చేయకుండా యువజన విభాగాన్ని మరియు కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి తన శక్తి వంచన లేకుండా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్ మరియు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ ఎర్రబోలు శ్రీనివాస రావు కాంగ్రెస్,యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలి

### కార్యనిర్వాహక నంచాలకులు హరినాథ్ రెడ్డి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెందిర్ 22, ప్రజాపాలన : జిల్లాలో 2020-21 ఆర్థిక సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కులముల కార్యచరణ ప్రణాళిక క్రింద నిరుద్యోగులకు స్వయం ఉపాధి పొందేందుకు రాయితీ రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి నంఘం కార్యనిర్వాహక సంచాలకులు హరినాథ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, కులం, ఆదాయం, ఆహార భద్రత కార్డు, విద్యార్హత ధృవపత్రాలతో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోతో మీ సేవా కేంద్రాలలో, ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వ్యవసాయేతర పథకాలకు 21-50 సం?ల లోపు వారు వ్యవసాయ పథకాలకు 21-60 సం౹౹ల లోపు వారు, శిక్షణ పథకాలకు 18-45 సం౹౹ల లోపు వారు అర్హులని, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించరాదని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎస్.సి. కార్పొరేషన్ నుండి రుణాలు పొందిన వారు అనర్హులని ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ప్రతిని సంబంధిత మండల అభివృద్ధి అధికారి, పురపాలక సంఘ కమీషనర్ కార్యాలయములో సమర్పించాలని, వివరాలకు జిల్లా ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల అర్హులైన షెడ్యూల్డ్ కులముల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక్కరోజు ఉపవాస దీక్ష



బాలాపూర్ : ప్రజాపాలన : హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ ఇంద్ర పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఒక్క రోజు ఉపవాస దీక్ష ధర్నాలో పాల్గొన్న, కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.... రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘట్టన్ ద్వారా నిర్వహించిన పంచాయతీ రాజ్ సంస్థలకు అధికారాలు విడుదల చేయాలని సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల నుండి పంచాయతీ రాజ్ సంస్థల కు అధికారాలు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి సి సి అధ్యక్షులు ఉత్తమకుమార్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు,బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ కార్పొరేటర్ బాలునాయక్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పోడు వ్యవసాయం గిరిజనుల హక్కు



అశ్వారావుపేట, ప్రజాపాలన డిసెంబర్ 22 :పోడు వ్యవసాయం గిరిజనుల చట్టబద్ద హక్కని, అనేక పోరాటాలు చేసి 2005 అటవీహక్కుల చట్టాన్ని సాధించుకున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా అన్నారు. అశ్వారావుపేట మండల పరిధిలోని పాత లంకపల్లి, మల్లాయిగూడెం, కమ్మంపాడు శివారు పోడు క్షేత్రాలను మంగళవారం సిపిఐ ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో సాభీర్ పాషా మాట్లాడుతూ అడవినే నమ్ముకొని అనాదిగా జీవనం సాగిస్తున్న గిరిజనులు, గిరిజనేతర పేదలకు రాష్ట్ర ప్రభుత్వం జీవనం లేకుండా చేస్తోందన్నారు. ప్రధానంగా జిల్లాలోని కొత్తగూడెం, భద్రాచలం, అశ్వారావుపేట, పినపాక, ఇల్లందు నియోజకవర్గాల పరిధిలో లక్షలాది మంది పేదలు, గిరిజనులు ఆరు దశాబ్దాలకు పైగా పోడు సాగు చేసుకుంటున్నారని ఈ భూములకు హక్కు పత్రాలు అందించడంలో పాలకులు విఫలం చెందారని విమర్శించారు. అనేక పోరాటాలతో సాధించుకున్న 2005 అటవీ హక్కుల పరిరక్షణ చట్టానికి తూట్లు పొడిచే విధంగా పాలకులు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ చట్టం ప్రకారం నాలుగు లక్షలకుపైగా ఎకరాలకు పట్టాలు జారీ చేయాల్సిన అధికారులు, పాలకులు సర్వేలు నిర్వహించి కేవలం 25శాతం మాత్రమే పట్టాలు మంజూరు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. స్వరాష్ట్రం వస్తే భూమి దక్కుతుందనే ఆశతో ప్రాణాలకు తెగించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న గిరిజనులకు, పేదలకు అధికారంలోకి వచ్చాక టీఆర్ఎస్ ప్రభుత్వం మొండిచేయి చూపించిందన్నారు. దళితులకు, పేదలకు మూడు ఎకరాల భూమి ఇస్తామని స్వయంగా ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ హామీని అమలు చేయకపోగా హరితహారం పేరుతో అనాదిగా సాగుచేసుకుంటున్న భూములను లాక్కుని ఉపాది లేకుండా చేస్తోందన్నారు. యంత్రాలతో పంటలను ద్వసం చేస్తూ, కందకాలు తవ్వుతూ ఏజెన్సీ ప్రజలను బయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సహనాన్ని పరీక్షిస్తోందని, తీరు మార్చకోని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, పోడు-క్షేత్రాల నుంచి ఫారెస్టు, పోలీసులను వెనక్కు పంపకుంటే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే పూర్తి భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. మొక్కలు నాటితేనే హరితహారం కాదని, పొలాలు సాగుచేసిన హరితహారవే అవుతుందని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ప్రభుత్వ దాడులకు పేద రైతులు అధైర్యపడొద్దని కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని, అవసరమైతే ప్రతిఘటించి భూములను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పోడు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 4న జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి పోడు రైతులు కదలి రావాలని సాబీర్ కోరారు. ప్రతినిధిబృందంలో సిపిఐ గా కార్యవర్గ సభ్యులు ఎస్‌డి.సలీమ్, జిల్లా సమితి సభ్యులు రామకృష్ణ, స్థానిక నాయకులు, బాదిత పోడు వాగుదారులు రఫి, సంగెమ్ కృష్ణమూర్తి, తాటి పాపారావు, వాడె రామారావు, గోడెం బుచ్చప్ప, కణితి గోపి, గొంది లక్ష్మనుడు, ముత్తమ్మ, గోంది రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో దేవిశెట్టి రంగా దంపతులు ప్రత్యేక పూజలు



మధిర, డిసెంబర్ 22, ప్రజాపాలన :శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం నందు ఉదయాస్తమాన పూజలు మధిర ప్రముఖ వ్యాపారస్తులు టిఆర్ఎస్ పార్టీ మధిర టౌన్ అధ్యక్షుడు శ్రీ దేవిశెట్టి రంగా గారు కల్పనా గార్ల దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఈ పూజా కార్యక్రమాన్ని కేరళ సాంప్రదాయ ప్రకారం తాంత్రిక పూజ తో శ్రీ శబరి దినేష్ గారిచే ఉదయం ఐదున్నర గంటలకు గణపతి హెూమం తో మొదలైనది ఏడు గంటలకు సి వేలి పూజా కార్యక్రమం 9 గంటలకు 18 రకాల అభిషేకాలు సాయంత్రం ఎనిమిది గంటలకు సి వేలి పూజా కార్యక్రమం 8 45 నిమిషాలకు శ్రీ స్వామివారి హరిహరాసనం తో ఉదయాస్తమాన పూజ ముగియనున్నది ఈ పూజా కార్యక్రమంలో శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం ట్రస్ట్ సభ్యులు అయ్యప్ప భక్తులు మాలధారులు గురు స్వాములు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## శీలం సిద్ధారెడ్డి గారి 9 వ వర్ధంతి సభ



మధిర, డిసెంబర్ 22, ప్రజాపాలన :శ్రీలం సిద్ధారెడ్డి గారి 9 వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 26వ తేదీన ఖమ్మం లోని నాగార్జున ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని రాష్ట్ర మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ గారు తెలిపారు ఈ వర్ధంతి సభలో మాజీ విలేకరి కుడుముల వెంకట్రామిరెడ్డి (ఎర్రుపాలెం) రచించిన "శీలం సిద్ధారెడ్డి జీవిత చరిత్ర" పుస్తక ఆవిష్కరణ ను అఖిల భారత కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి గారు ఆవిష్కరిస్తారు ఈ సభలో మాజీ మంత్రులు కాసు కృష్ణారెడ్డి గారు వసంత నాగేశ్వరరావు గారు, తుమ్మల నాగేశ్వరావు గారు, జలగం ప్రసాదరావు గారు, ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చేకూరి కాశయ్య గారు మరియు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొంటారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా లో నుండి సిద్ధ రెడ్డి గారి అభిమానులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో లాయర్ చెన్నారెడ్డి , కుడుముల వెంకట్రామిరెడ్డి, వేమి రెడ్డి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## అంబెడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాపాలన డిసెంబర్22 : జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్.అంబెడ్కర్ విగ్రహం దగ్గర దళిత సంఘాల జె.ఏ.సి.కన్వీనర్ వేల్పుల. నరసింహ రావు, మాదిగ జే.ఏ.సీ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు.జోగరావు ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో డా.బి.ఆర్.అంబెడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు నిరసన దీక్ష చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ నిరసన కార్యక్రమానికి వివిధ ప్రజా సంఘాలు, దళిత సంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు బి.జె.పి, సి.పి.ఐ, సి.పి.ఎం, కాంగ్రెస్, ప్రజారాజ్యం, ప్రజా సమితి,సంపూర్ణ మద్దతు తెలిపినాయి. ఈ నిరసన దీక్ష లో బి.సి.సంఘం నాయకులు దాసరి.నాగయ్య, సిద్దెల. రవి, కాసీమల్ల,రమేష్,కంకణాల. ఉజీవ్ రావు,రేణుక, భారతమ్మ, మరియా కుమారి, కొండలరావు, ఉబ్బపల్లి.కృష్ణ, ప్రవీణ్ కుమార్,కాకటి.రాజాక్, డి. నరసింహ రావు, తదితరులు నిరసన దీక్షలో కూర్చొన్నారు.

## భరత్ విద్యాసంస్థలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



మధిర, డిసెంబర్ 22, ప్రజాపాలన: పట్టణంలోని భరత్ విద్యాసంస్థలలో మంగళవారంనాడు గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి పాల్గొని గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, రవీందర్ రెడ్డి,అజీమ్,నాగరాజు,రాము గోపాల్,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమించిన కట్టడాలను తొలగించిన తర్వాతే డ్రైనేజీలు నిర్మాణం చేపట్టాలి

**సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవి**



మధిర, డిసెంబర్ 22, ప్రజాపాలన : మధిర మున్సిపాలిటీ లో అనేక వార్డుల్లో డ్రైనేజీ నిర్మాణం జరుగుతుంది. డ్రైనేజీలు ఆక్రమించిన కట్టిన కట్టడాలను తొలగించకుండా ఈ నిర్మాణాలు చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ లోని డ్రైనేజ్ ను ఆక్రమించి ఉన్న కట్టడాన్ని తొలగించకుండా అధికారులు నిర్లక్ష్యంతో డ్రైనేజీ నిర్మిస్తున్నారని ఈ నిర్లక్ష్య ధోరణి విడనాడాలని బెజవాడ డిమాండ్ చేశారు .ఇలా ఆక్రమిత కట్టడాలను తొలగించకుండా నిర్మాణాలు చేపడితే భవిష్యత్తులో అనేక సమస్యలు ఎదురవుతాయని అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమ కట్టడాలు తొలగించే ప్రతి ఒక్క వార్డులో డ్రైనేజ్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.

## తెలియని వారికి వ్యక్తిగత సమాచారం ఇవ్వద్దు:ఎస్ఐ

వలిగొండ ప్రజాపాలన గుర్తు తెలియని వారికి వ్యక్తిగత సమాచారం ఇవ్వొద్దని స్థానిక ఎస్సై రాఘవేందర్ గౌడ్ అన్నారు.ఇటీవల కొందరు ఆన్లైన్ లో రుణాలు ఇస్తామని,వాటికి మీ మీ వ్యక్తిగత సమాచారం కొరతారని,అలాంటి వారికి మీ సమాచారం ఇవోద్దని,అలాంటి వారివద్ద రుణాలు తీసుకోవద్దని బ్లాక్ మెయిల్ చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


## మాటూర్ హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

మధిర, డిసెంబర్ 22, ప్రజాపాలన :భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిలి సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల గణిత ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు లిగణిత ప్రతిభా పరీక్షలి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల. సాయికృష్ణ గారు మాట్లాడుతూ పాఠశాల దశ నుంచే పోటీతత్వం అలవాటు చేసుకుంటూ రామానుజన్ లా చిన్న వయసులోనే గణిత%శీ% పట్ల ఆసక్తిని పెంపోదించుకుంటూ అందరికి ఆదర్శ ప్రాయంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాద్, కంచిపోగు ఆదాము, రెంటపల్లి భాగ్య శ్రీనివాస్, వేము రాములు, %వీం%.చాంద్ బేగం, %+%. రమాదేవి, %ఎ%. సత్యం %ఎ=ూ% సురేష్ పాల్గొన్నారు.




## కొల్చారం గ్రామంలో మొదలైన శ్రీ రేణుక ఎల్లమ్మ వేడుకలు



కొల్చారం22 డిసెంబర్ (ప్రజాపాలన ): మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఈ నెల 22 నుంచి 27 వరకు జరిగే కార్యక్రమాలలో భాగంగా మొదటిరోజు గురు ప్రార్థన, గణపతి పూజ, పుణ్యాహవాచనము, దేవతా ఆహ్వానము, అగ్ని ప్రతిష్టా, హవనము జలాధివాసం ప్రదోషకాల పూజ, తీర్థప్రసాద వితరణ. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ హాజరు కావడంతో కొల్చారం గౌడ సంఘం సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. తదనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘనంగా స్వర్గీయ కాక వర్ధంతి వేడుకలు

**బి.జె.పి నాయకులు. ఎం.డి బషీర్**



వెల్గటూర్, డిసెంబర్ 22 (ప్రజాపాలన) : రాష్ట్ర నాయకులు ఎం డి బషీర్ ఆధ్వర్యంలో స్వర్గీయ కాక వెంకట స్వామి 6 వ వర్ధంతి కి వెల్గటూర్ బి.జె.పి నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లారు. మంగళవారం రోజు స్వర్గీయ పెద్ద పల్లి మాజీ పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకా వెంకటస్వామి 6వ వర్ధంతిని హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ మీదగల కాకా విగ్రహానికి పులమాలతో వెల్గటూర్ బి.జె.పి నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న బి.జె.పి నాయకులతోఎం.డి బషీర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వెంకటస్వామి కాకా నివాళులర్పించడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు. సీనియర్ బి.జె.పి నాయకులు గాజుల మల్లేశం, నేతకాని సంఘం అధ్యక్షులు జాడి రాజేశం, మండల బి.జె.పి పార్టీ అధ్యక్షుడులు తంగళ్ళపల్లి చక్రపాణి, ఎనగందుల తిరుపతి, భూసరపు వెంకటేశం, సంగ తిరుపతి, నాయకులు కార్యకర్తలు పాల్గొని స్వర్గీయ కాకా వెంకటస్వామి కి ఘనంగా నివాళు లర్పించారు.

# సిగరెట్‌తో ప్రాణాలకే చేటు

ధూమపానం ప్రాణాలకు చేటుగా మారుతోంది. టెన్షన్ తట్టుకోలేక కొందరు...రిలాక్స్ కోసం మరికొందరు పొగతాగుతున్నారు. పొగరాయుళ్లకే కాదు...వారికి సమీపంలో ఉండే వాళ్లకూ ప్రమాదకరంగా మారుతోంది. ఒక సిగరెట్‌తోనే ప్రాణం పోతుందా? అంటూ అనేక మంది వాటికి అలవాటు పడి కేన్సర్ ముప్పున పడుతున్నారు. సాధారణంగా 15 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న యువతలో పొగతాగేవాళ్లు ఎక్కువగా ఉంటున్నారని వైద్యులు తెలిపారు. పొగరాయుళ్లలో 32 శాతం మంది ఈ వయస్సు వాళ్లేనని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ధూమపానం వల్ల 32 నుంచి 40 సంవత్సరాలలోపు వాళ్లలో 30 శాతం మంది కేన్సర్‌బారిన పడుతున్నారు. రిలాక్స్ కోసం 34 శాతం మంది టెన్షన్ తట్టుకోలేక 35 శాతం మంది, స్టైల్ కోసం 10 శాతం మంది సిగరెట్ తాగుతున్నట్లు వైద్యులు వివరించారు. వందమంది యువతుల్లో 10 శాతం మంది రెగ్యులర్‌గా సిగరెట్ తాగుతున్నారని, అందులో 21 శాతం మంది అప్పుడప్పుడు స్మోకింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ధూమపానం వల్ల గొంతు, జీర్ణాశయం, పెదవులు, నాలుక, నోరు, స్వరపేటిక, కిడ్నీ, మూత్రాశయం కేన్సర్ల బారిన పడే వాళ్ల సంఖ్య పెరుగుతోందని వైద్యులు పేర్కొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో తాగితే శిక్ష

బహిరంగంగా ధూమపానం చేసిన వారికి రూ.100 నుంచి రూ.200 దాకా జరిమానా విధించొచ్చు. సిగరెట్ తాగాలని ప్రచారంచేస్తే తొలివిడతగా రూ.1000 జరిమానా, రెండేళ్లజైలుశిక్ష, రెండోసారి తప్పు చేస్తే ఐదేళ్లవరకు జైలుశిక్ష, 5వేల జరిమానా విధిస్తారు. పొగాకు ఉత్పత్తులను హెచ్చరికలులేకుండా విక్రయిస్తే ఏడాది జైలుశిక్ష, రూ.1000 జరిమానా. విద్యాసంస్థలకు 100 మీటర్ల లోపు పొగాకు ఉత్పత్తులను విక్రయించడం నిషేధం.

నిషేధమా...నివేక్కడా....

బహిరంగ ప్రదేశాలు, కొన్ని ముఖ్యమైన కార్యాలయాల్లో ధూమపానం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. ధూమపానాన్ని నిషేధిస్తూ చట్టం కూడా అమల్లో ఉంది. కానీ అది ఆచరణలో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. తొమ్మిదేళ్ల నుంచి ధూమపానం నిషేధ చట్టం అమల్లో ఉన్నప్పటికీ పెద్దగా పట్టించుకోవడం లేదు.

సిగరేట్ తాగితే....!!

ఒక సిగరెట్ తాగితే 4200 విషవాయువులు శరీరంలోకి వెళ్తాయి.

15 శాతంసిగరెట్లు, 45శాతం బీడీ లు, 30 శాతం సిగార్లు తాగుతున్నారు.

పొగతాగడం మానుకుంటామని కౌన్సెలింగ్‌కు వస్తున్న వారు 35 సంవత్సరాలు దాటిన వారే ఉంటున్నారు.

పొగతాగేవారిలో గుండె సమస్యలు అధికంగా ఉంటున్నాయి.

పొగబారిన పడుతున్నవారిలో మహిళలు, పిల్లలు కూడా ఉంటున్నారు.

ప్రపంచంలో పొగ తాగటం వల్ల ప్రతి ఎనిమిది సెకన్లకూ ఒకరు చనిపోతున్నారు.

పొగతాగడం వల్ల పక్కన వారికీ ప్రమాదమే.

గర్భిణులు ధూమపానం చేయడం వల్ల పుట్టబోయే బిడ్డలకు ప్రమాదమే.

ఛాతివైద్యం కోసం వచ్చి మృతి చెందుతున్న వారిలో 50 శాతం మంది పొగ తాగేవారే ఉంటున్నారు.

ఇలా చేస్తే...

సిగరెట్ మానేయాలనుకుంటే ఈరోజే ఆ పని మొదలు పెట్టాలి

సిగరెట్ తాగాలనిపించినప్పుడు చూయింగ్‌గమ్, చాక్లెట్స్ వాడాలి.

సిగరెట్ ఆలోచన వచ్చినప్పుడు ఆ ధ్యాసను మరో వైపు మార్చాలి.

సిగరెట్‌పై ధ్యాస పోకుండా ధ్యానం, యోగా లాంటివి చేయాలి.

పొగ తాగడాన్ని తగ్గించుకోలేక పోతే ఫార్మాకో థెరపీ తీసుకోవాలి.



## ఆర్థరైటిస్‌కు దీటైన వైద్యం



శరీరంలోని రోగనిరోధక వ్యవస్థలో జీవక్రియల మార్పుల వలన, జన్యుపరమైన మార్పుల వలన వచ్చు కీళ్లజబ్బులలో రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఒకటి. ప్రపంచంలో 0.5 నుంచి 1 శాతం వరకు ఈ జబ్బుతో బాధపడుతున్నారు. 15 ఏళ్లలోపు వయస్సు గల వారిలో ఈ జబ్బు రావడం చాలా అరుదు. 20 నుంచి 80 సంవత్సరాల మధ్య వయస్సు వారిలో వచ్చే అవకాశం చాలా ఎక్కువ. పురుషుల్లో కన్నా స్త్రీలలో మూడింతలు అధికంగా వచ్చే అవకాశం ఉంటుంది.

కారణాలు

శరీరంలోని జీవక్రియల అసమతుల్యత వల్ల, రోగనిరోధక వ్యవస్థలోని మార్పుల వల్ల జబ్బు వస్తుంది. దీనితో పాటు శారీరక, మానసిక ఒత్తిడి కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. మానసిక ఒత్తిడి వల్ల జన్యుపరమైన మార్పులు సంభవించి ఈ జబ్బు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎవరైతే సరైన ఆరోగ్య పద్ధతులు పాటించని వారు, దూమపానం, మద్యపానం తీసుకునే వారిలో ఈ జబ్బు వచ్చే అవకాశం ఉంటుంది.

లక్షణాలు

ఈ కీళ్ల జబ్బు వల్ల కీళ్లలో సైనోవియల్ మెంబ్రేన్ దెబ్బతింటుంది. కీళ్లలో అనవసరమైన ఫైబ్రస్ టిష్యూ పేరుకుపోతుంది. దానిని ప్యానస్ అంటారు. ఈ ప్యానస్ అనే చెడు పదార్థం వల్ల కీళ్లలో కార్టిలేజ్ దెబ్బతింటుంది. కీళ్లలో వాపులు తరచుగా వస్తూపోతూ ఉంటాయి. ఈ జబ్బులో లక్షణాలు కొన్నిసార్లు అధికం కావడం, తాత్కాలికంగా ఉపశమనం లభించడం జరుగుతుంది. లక్షణాలు అధికమైనపుడు జ్వరం, కీళ్లలో వాపులు, కీళ్లు ఎరుపెక్కడం, కీళ్లు బిగుసుకుపోవడం, తీవ్రమైన నొప్పి, కదలికలు తగ్గిపోవడం, ఆకలి తగ్గిపోవడం జరుగుతుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌లో చేతి మణికట్టు కీళ్లు, చేతి వేళ్లు, మోచేతి కీళ్లు, మోకాళ్లు ఎక్కువగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఈ ఆర్థరైటిస్‌లో కేవలం కీళ్లు దెబ్బతినడమే కాకుండా శరీరంలో ఇతర అవయవాలు కూడా దెబ్బతింటాయి. ఊపిరితిత్తులలోని పైపొర, గుండె పైపరొ, దెబ్బతినే అవకాశం ఉంటుంది. తద్వారా గుండెనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. తరచుగా ఊపిరి తిత్తుల్లో ఇన్‌ఫ్లమేషన్ కారణంగా తుమ్ములు రావడం, దగ్గురావడం జరుగుతుంది. రక్త కణాల సంఖ్య పడిపోయి ఎనీమియాకు కారణమవుతుంది. ప్లీహం వాపుకు గురవు తుంది. కళ్లు, నోరు పొడిబారిపోవడాన్ని జోగ్రెన్ సిండ్రోమ్ అంటారు. చర్మం కింది భాగంలో గుళికల్లాంటి ఆకారాలు ఏర్పడతాయి. వీటిని రుమటాయిడ్ నొడ్యుల్స్ అంటారు.

వ్యాధి నిర్ధారణ

రక్తంలోని యాంటీబాడీస్ కనుగొనే పరీక్ష రుమటాయిడ్ ఫ్యాక్టర్(ఆర్ఏ) పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు. అలాగే యాంటీ సీసీపీ, యాంటీ సిట్రులినేటెడ్, పెప్టైడ్ పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు. కీళ్లను ఎక్స్‌రే తీయించి ఎముకలలో ఎరోషన్స్ గుర్తించి నిర్ధారించవచ్చు. సాధారణ పరీక్షలు సీబీపీ, ఈఎస్ఆర్, సీఆర్‌పీ పరీక్షలు కూడా వ్యాధి నిర్ధారించడంలో సహాయపడతాయి.

జాగ్రత్తలు

కీళ్లజబ్బులు బారినపడకుండా ప్రతిరోజు వ్యాయామం చేయాలి. సరియ్యైన పోషకాహారం తీసుకోవాలి. ఎలాంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతిరోజు యోగా, ధ్యానం చేయాలి.

హోమియో వైద్యం

రోగి మానసిక, శారీరక లక్షణాలను అనుసరించి హోమియో వైద్యం ఇవ్వడం జరుగుతుంది. లెడంపాల్, బ్రయోనియా, రస్టాక్స్, కాల్చికమ్, బెంజోయిక్ ఆసిడ్, కాలిమూర్, పల్సటిల్లా తదితర మందులు ఉపకరిస్తాయి.

## క్షయను వేగంగా గుర్తించే రక్తపరీక్ష

ఏటా వేలాది ప్రాణాలను హరిస్తున్న క్షయ వ్యాధిని వేగంగా నిర్ధారించే సరికొత్త రక్తపరీక్షను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. వ్యాధి నిర్ధారణతో పాటు, వ్యాధి తీవ్రతనూ ఈ పరీక్షతో తెలుసుకోవచ్చని చెప్పారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరీక్షలతో టీబీ నిర్ధారణకు రోజులు, వారాల తరబడి సమయం పడుతోందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు కోటి మంది టీబీ బారిన పడుతుండగా, 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. తాజా రక్తపరీక్ష ద్వారా టీబీని గంటల వ్యవధిలో గుర్తించి, వ్యాధి విస్తరణకు అడ్డుకట్ట వేయవచ్చని అరిజోనా యూనివర్సిటీ పరిశోధకుడు టోనీ హూ పేర్కొన్నారు.



# లిప్‌స్టిక్...హెల్త్‌కు ట్రబుల్

అమ్మాయిలకు పెదవులపై లిప్‌స్టిక్ పూయనిదే మనస్సు ప్రశాంతంగా ఉండదు. హ్యాండ్ బ్యాగ్‌లో లిప్‌స్టిక్ బాటిల్ లేనిదే బయట అడుగు పెట్టరు. యువతులు, పిల్లలు ఇలా అన్ని వయస్సుల వారు లిప్‌స్టిక్‌పై యమ ఆసక్తి చూపుతున్నారు. కొన్ని రకాల లిప్‌స్టిక్‌ను ఎడాపెడా పెదవులపై రుద్దేస్తుండడంతో ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోంది. ప్రస్తుతానికి లిప్‌స్టిక్ అందం కోసం పెట్టుకున్నప్పటికీ రాను రానూ తీవ్ర అనారోగ్యానికి దారి తీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. లిప్‌స్టిక్‌ను ఎక్కువ సార్లువినియోగించిన వారు పలు అనారోగ్య సమస్యలతో వైద్యులను ఆశ్రయిస్తున్నారు.

చాలా మంది అమ్మాయిలు లిప్‌స్టిక్‌ను తమకు తెలియకుండానే మింగేస్తున్నారు. లిప్‌స్టిక్‌ను పెదవులపై రుద్దినప్పుడల్లా.. అది కడుపులోకి పోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రో జుకు 12 నుంచి 15 సార్లు పూసే అమ్మాయిల్లో 8.7 మిల్లిగ్రామ్‌ల లిప్‌స్టిక్‌ను మింగేస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. పెదవులు ఎండినట్లు అనిపించిన ప్రతిసారీ నాలుకతో తడుపుకోవడం సర్వసాధారణం. అప్పుడు పెదవులకున్న లిప్‌స్టిక్ వాళ్లకు తెలియకుండానే కడుపులోకి పోతుందని వైద్యులు వివరించారు. అలాగే కాఫీ, టీ, జ్యూస్, నీళ్లు తాగినప్పుడు లిప్‌స్టిక్‌ను మింగేస్తున్నారని, అలాగే లిప్‌స్టిక్‌ను పూర్తిగా తొలగించకుండా భోజనం చేస్తున్నారని, దీం తో చాలా ఎక్కువగా లిప్‌స్టిక్ కడుపులోకి చేరుతుంద ని డాక్టర్లు పేర్కొంటున్నారు. లిప్‌స్టిక్‌లో సీసం ఉండడంతో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు తెలిపారు. కొంత మంది తమ డ్రెస్‌ను బట్టి రకరకాల లిప్‌స్టిక్ కలర్స్‌ను వాడుతున్నారు. ఇది వారి ఆరోగ్యంపై మ రింత ప్రభావం చూపుతోందని వైద్యులు చెబుతున్నారు.

నెలకు రెండు, మూడు కేసులు...

లిప్‌స్టిక్‌ను ఎడాపెడా వాడేవారు.. అది పూయనిదే బయటికి వెళ్లలేని వారు.. అప్పటికి అందంగా కనిపించాలని అనుకుని లిప్‌స్టిక్ వాడేవారు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఇలా అనారోగ్య సమస్యలతో నెలకు ఇద్దరు, ముగ్గురు తమ ను సంప్రదిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఎక్కువ మంది జీర్ణకోశ వ్యా? ధులకు సంబంధించిన సమస్యలతో వస్తున్నారని డాక్టర్లు చెబుతున్నారు. పరీక్షలు చేసే ముందు వారు వినియోగించే ఆహార పదార్థాలు, ఇతర వస్తువులపై ఆరా తీయడంతో అస లు విషయం బయట పడుతోందని డాక్టర్లు పేర్కొంటున్నారు. దీనివల్ల భవిష్యతలో తీవ్ర అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే ముప్పు ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

మున్ముందు ముప్పే....



లిప్‌స్టిక్‌వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి. కొన్ని రకాల లిప్‌స్టిక్‌ల్లో 10 పీపీఎం సీసం ఉంటోంది. ఇంతస్థాయిలో సీసం ఉంటే ప్రమాదకరం. 0.1 పీపీఎం వరకు సీసం ఉంటే పర్వాలేదు. కానీ ఎక్కువ స్థాయిలో ఉంటే చాలా ముప్పు. లిప్‌స్టిక్‌లో సీసం పెరిగిందని ఎఫ్‌డీఏ హెచ్చరించింది. లిప్‌స్టిక్ ఎక్కువగా వాడడం వల్ల నరాలకు సంబంధించిన జబ్బులు, మూత్రపిండాలు, ఎముకలు, కేన్సర్‌వంటి వ్యాధులొచ్చే అవకాశముంది. మరి కొందరికి గైనిక్ సమస్యలూ వస్తాయి.

– డా.సుమిత కౌర్,
జనరల్ ఫిజీషియన్, కాంటినెంటల్ ఆస్పత్రి

జీర్ణకోశ సమస్యలు...

లిప్‌స్టిక్ కడుపులో చేరిన వెంటనే ఇబ్బంది కలిగించదు. నె మ్మదిగా దాని ప్రభావం జీర్ణకోశ వ్యవస్థపై చూపుతోంది. లిప్‌స్టిక్ మింగిన వారికి ఇరిటేబుల్ వంటి ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. లిప్‌స్టిక్‌ను వాడే మోతాదు, సంఖ్యను బట్టి అనారోగ్య సమస్యల తీవ్రత ఎక్కువగా ఉంటోంది. రోజుకు మూడు సార్ల కంటే ఎక్కువగా లిప్‌స్టిక్‌ను వినియోగించొద్దు.

– డాక్టర్ అమర్‌నాథ్,
గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు, కేర్ ఆస్పత్రి

# మాయదారి జబ్బు మెండికేస్తోంది

విస్తరిస్తున్న ఎండీఆర్ టీబీ ఫ రెట్టించిన శక్తితో బ్యాక్టీరియా ఫ నిర్లక్ష్యం, మందులు వాడకపోవడమే..!

చెస్ట్ ఆస్పత్రికి క్షయ బాధితుల తాకిడి ఫ ఏడాదికి నాలుగు వేల మంది అడ్మిట్ ఫ 30 వేల మందికి ఓపీ చికిత్సలు

నగరం మీద క్షయ మళ్లీ దాడి చేస్తోంది. జబ్బు నిర్ధారణలో ఆలస్యం, మందుల వాడడంలో నిర్లక్ష్యం కారణంగా వేగంగా విస్తరిస్తోంది. జబ్బు కొన్ని సార్లు మందులకు కూడా నయం కాకుండా రోగిని ముప్పుతిప్పలు పెడుతోంది. ఫలితంగా వ్యాధితో మరణించే వాళ్ల సంఖ్య కూడా పెరుగుతోంది. ప్రతి నెలాచెస్ట్ ఆస్పత్రికి వచ్చే టీబీ రోగుల సంఖ్య పెరుగుతోంది. మందులకు లొంగని కేసులు (ఎండీఆర్ టీబీ) ఎక్కువగా వస్తున్నాయని వైద్యులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీబీ బ్యాక్టీరియా కొత్త శక్తితో దాడి చేస్తోంది. మందులకు లొంగని ఎండీఆర్ టీబీ విస్తరిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్న రోగుల్లో నాలుగుశాతం మంది, ప్రైవేటు ఆస్పత్రులకు వస్తున్న వాళ్లలో 12 శాతంమంది ఎండీఆర్ టీబీతో సతమతమవుతున్నారు. టీబీ బ్యాక్టీరి యా నిరోధక శక్తిని పెంచుకుని జనంపై దాడి చేస్తోంది. మందులకూ లొంగని స్థాయిలో శక్తివంతంగా మారుతోంది. టీబీని నియంత్రించ డానికి పన్నెండు రకాల మందులను ఉపయోగిస్తామనీ, అయితే కొన్నిసార్లు ఏ మందుకూ బ్యాక్టీరియా లొంగడంలేదని డాక్టర్లు అంటున్నారు.

చెస్ట్ ఆస్పత్రికి రోగుల తాకిడి

చెస్ట్ ఆస్పత్రిలో ప్రతి సంవత్సరం నాలుగు వేల మంది వరకు క్షయ బాధితులు ఇన్‌పేషెంట్లుగా చేరుతున్నారు. ఆస్పత్రిలో ప్రస్తుతం 250 పడకలున్నాయి. వాటిలో 60 శాతానికిపైగా టీబీ రోగులే ఉంటున్నారు. వాటిలోనూ ఎండీఆర్ టీబీ కేసులే ఎక్కువగా ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. చెస్ట్ ఆస్పత్రికి ఏడాదిలో ఓపీ విభాగంలో 30 వేల వరకు కేసులు నమోదవుతున్నాయి. యేటా 16 వేల కొత్త కేసులు వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు.

డాట్, డాట్ ప్లస్ ద్వారా మందులు

సాధారణ టీబీ రోగులకు డాట్ కేంద్రం ద్వారా ఉచితంగా మందుల పంపిణీ పంపిణీ చేస్తారు. వాటిని ఎలా వేసుకోవాలో డాట్ నిర్వాహకులు వివరిస్తారు. రోగులు ఆరు నెలల వరకు తప్పనిసరిగా మందులు వేసుకోవాలి. డాట్ ప్లస్‌లో ఎండీఆర్ టీబీ రోగులకు మందులు పంపిణీ చేస్తారు. వీళు ఆరు నెలల నుంచి సంవత్సరం వరకు మందులు వాడాల్సి ఉంటుంది. డాట్ ప్లస్‌లో 2 లక్షల రూపా యలకు పైగా విలువైన మందులను అందజేస్తారు. ఎవరికైనా టీబీ ఉందన్న అనుమానం ఉంటే తెమడ, రక్త పరీక్షలు చేయించు కోవాలి. ఆ తర్వాత టీబీ కల్చర్ పరీక్ష చేయించుకోవాలి. ఆరు వారాల్లో ఆ నివేదిక వస్తుంది. వేగంగా విషయం తెలియాలంటే టీబీ గోల్డ్ టెస్టు చేయిం చుకోవాలి.



వ్యాధి పెరగడానికి కారణాలు

మొదటి సారి వచ్చిన టీబీకి సరైన చికిత్సలు చేయించుకోకపోవడం

మందులను సక్రమంగా వాడకపోవడం.

వైద్యులు కూడా రోగికి మెరుగైన వైద్యం అందించకపోవడం.

వైద్యులు సూచించిన పౌష్టికాహారం తీసుకోకపోవడం

తరుచూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించకపోవడం

వ్యాధి కాస్త తగ్గగానే నిర్లక్ష్యంగా వ్యవహరించడం.

ఖరీదైన మందులను వాడకపోవడం.

షుగర్, హెచ్‌ఐవీ, కేన్సర్ రోగులకు, స్టెరాయిడ్ వాడుతున్న వారికీ టీబీ వచ్చే అవకాశం ఉంది.

క్షయ కేసులు పెరుగుతున్నాయి

తొమ్మిదేళ్ల క్రితం టీబీ నామమాత్రంగా ఉండేది. ఇప్పుడు మల్టీడ్రగ్ క్షయ పెరిగింది. రోగులకు ఫస్ట్‌లైన్, సెకండ్ లైన్ మందులు ఇస్తాం. ఫస్ట్‌లైన్ మందులను ఆరునెలలు క్రమం తప్పకుండా వినియోగిస్తే పూర్తిగా తగ్గిపోతోంది. చాలా మంది మందులు సరిగ్గా తీసుకోవడంలేదు. మురికివాడలు, బస్తీల్లో టీబీ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. మధుమేహం, హెచ్‌ఐవీ రోగుల్లో టీబీ ఎక్కువగా కనిపిస్తోంది. 25 మంది మధుమేహ బాధితుల్లో అయిదారుగురికి టీబీ వచ్చే ముప్పు ఉంది.

– డాక్టర్ మతీనుద్దీన్, సీనియర్ పల్మనాలజిస్టు, సన్‌షైన్ ఆస్పత్రి

జాగ్రత్తలతో క్షయకు చెక్

కొద్దిపాటి జాగ్రత్తలతో వ్యాధి సోకుండా చూసుకోవచ్చు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలు, పెద్దవాళ్లకు ఈ జబ్బు వచ్చే ముప్పు ఉంది. వ్యాధి సోకినా ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడొచ్చు. క్షయ రోగి ద్వారా 15 నుంచి 20 మందికి జబ్బు వ్యాపించే అకాశముంది. రోగిని విడిగా వేరే గదిలో ఉంచి వైద్యం అందించాలి. పౌష్టికాహారం ఇవ్వాలి. రోజూ మందులు వేసుకునేలా చూడాలి.

## నెలకు 5 రోజులపాటు ప్రత్యేకమైన ఆహారం



మందులు, ఇంజెక్షన్ల గొడవ లేకుండా సహజ పద్ధతులతో మధుమేహాన్ని తగ్గించే ఓ కొత్త పద్ధతిని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. నెలలో 5 రోజులపాటు ఆహార నియమాలు పాటించడం ద్వారా టైప్-1, టైప్-2 మధుమేహ ఇబ్బందులనుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు. అందులో కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు తక్కువ మొత్తంలో ఉండడంతోపాటు ఆరోగ్యకరమైన ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయన్నారు. ఫాస్ట్ మిమికింగ్ డైట్(ఎఫ్ఎండీ)గా వ్యవహరించే ఈ ఆహారం ముఖ్య ఉద్దేశం ఓవైపు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తూ..శరీరాన్ని మాత్రం ఉపవాసం చేస్తున్న భ్రమలో ఉంచడమేనని తెలిపారు. ఈ తేలికపాటి ఆహారపదార్థాలు శరీరంలోకి చేరినా జీర్ణవ్యవస్థలో పేరుకుపోయే అవకాశం ఉండదని కాలిఫోర్నియా వర్సిటీ పరిశోధకులు వివరించారు. ఉపవాసంవల్ల కలిగే ప్రయోజనాలను దీంతో పొందొచ్చని, ఇది శరీరంలోని వివిధ వ్యవస్థల పనితీరును మెరుగు పరుస్తుందని చెప్పారు. క్లోమగ్రంథి కణాలను ప్రేరేపించి ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుందన్నారు. ఈమేరకు ఎలుకలు, మానవ కణాలపై జరిపిన పరిశోధనలో సానుకూల ఫలితాలు సాధించినట్లు లాంగెవిటీ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ వాల్టర్ తెలిపారు.

## రోజూ 3 గంటలు టీవీ చూస్తే మధుమేహ ముప్పు



రోజుకు 3 గంటలపాటు టీవీ చూడడం లేదా స్మార్ట్ ఫోన్, టాబ్లెట్‌తో ఆడే పిల్లలు భవిష్యత్తులో మధుమేహ బాధితులుగా మారే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం హెచ్చరించింది. గంటల తరబడి స్క్రీన్‌ను చూడడంవల్ల అనారోగ్యాల ముప్పు పెరుగుతుందన్నారు. శరీరంలో కొవ్వు పేరుకుపోవడం, ఇన్సులిన్ నిరోధకత, రక్తంలో చక్కెర శాతాన్ని నియంత్రించే హార్మోన్ విడుదలపై ప్రభావం తదితర దుష్పరిణామాలు ఎదురవుతాయని లండన్ శాస్త్రవేత్తలు వివరించారు. ఈమేరకు యూకే వ్యాప్తంగా 9-10 ఏళ్ల వయసున్న 4500 మంది పిల్లలను పరీక్షించి ఈ విషయాన్ని నిర్ధారించుకున్నట్లు తెలిపారు.

## తుమ్మును ఆపితే మరణమే?



నోటి నుంచి అకస్మాత్తుగా అతి వేగంతో వచ్చే తుమ్మును ఆపితే కొన్ని సందర్భాలలో ప్రాణం పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తుమ్ము ద్వారా శక్తివంతమైన గాలి బయటకు వస్తుందనీ, దీనిని ఆపితే తుమ్ములోని గాలి బుడగలు గుండె, మెదడు కణజాలంలోకి ప్రవేశించి వెంటనే మరణం సంభవించవచ్చని వారు హెచ్చరిస్తున్నారు. మామూలుగా తుమ్ము అనేది అశుభశూచకంగా భావించి దీన్ని బయటకు రాకుండా అడ్డుకుంటారనీ, ఇలా అడ్డుకోవడం అనేది వారి మరణాన్ని వారే ఆహ్వానించుకోవడం అని నిపుణులు చెబుతున్నారు. తుమ్ముద్వారా బయటకు వచ్చే శబ్దం ఇతరులను ఇబ్బంది పెడుతుంది అనుకుంటే నోటిక ఏదైనా అడ్డు పెట్టుకుని తుమ్మాలని వారు సూచిస్తున్నారు. అంతే తప్ప దాన్ని ఆపే ప్రయత్నం చేయడకూడదని వారు సూచిస్తున్నారు.

## పాదరక్షలతో అనారోగ్యం?



అనారోగ్యానికి రకరకాల కారణాలను కనుగొన్న పరిశోధకులు ఇప్పుడు సరైన పాదరక్షలు ధరించకపోతే అనారోగ్యం బారినపడక తప్పదని అంటున్నారు. పాదరక్షల వలన కలిగే సమస్యల గురించి ఇటీవల ఓ పరిశోధన నిర్వహించారు. సుమారు మూడు వేల మంది మీద వీరు అధ్యయనం నిర్వహించారు. వీరిలో చాలా మంది తమ పాదాలకన్నా పెద్దవో చిన్నవో ఉన్న చెప్పులను వేసుకుంటున్న వారే! దీని వలన వారి ఆరోగ్యంలో వస్తున్న మార్పులను చూసి పరిశోధకులు ఆశ్చర్యపోయారు. తమ పాదాల కన్నా తక్కువ ఉండే చెప్పులను వేసుకునే వారు పలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్టు వీరు గుర్తించారు. నడుస్తూ నడుస్తూ తరచూ అదుపు తప్పి పడిపోవడం, పాదాల నొప్పులు, నడకలో మార్పులు తదితర సమస్యలను గుర్తించారు. ఈ సమస్యలే భవిష్యత్తులో ప్రాణాంతకం కావచ్చని వీరు హెచ్చరిస్తున్నారు. పాదరక్షల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందే! అని వారు సూచిస్తున్నారు.

## మధ్యవయస్కుల్లో 8శాతం మగాళ్లకు మధుమేహం



ఆహార అసమతుల్యత వల్ల దేశంలోని మధ్యవయస్కులు వ్యాధుల బారిన పడుతున్నారు. 15-49 మధ్య వయసున్న దాదాపు 8శాతం మంది పురుషులు, 5.8 శాతం మహిళలు మధుమేహంతో బాధపడుతున్నారని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అంతేకాకుండా, 2015-16 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-4 ప్రకారం 13.6 శాతం పురుషులు, 8.8 శాతం మహిళలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని, 13శాతం మంది హైపర్ సెన్సిటివిటీతో ఇబ్బందిపడుతున్నారని కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి అనుప్రియా పటేల్ రాజ్యసభలో సమాధానమిచ్చారు.

## అల్సర్లకు విరుగుడు

ఆకలిగా ఉంటుంది.. ఏదైనా తింటే ముద్ద గొంతు దిగదు. మమకారం కొద్దీ కాస్త కారం తిన్నామా.. అంతే కడుపులో మంట. పుల్లటి తేన్పులు.. ఛాతీలో నొప్పి.. ఈ ఇబ్బందులన్నీ అల్సర్ల కారణంగానే వస్తాయి. కడుపులో అల్సర్లను ఇంటి వైద్యం ద్వారా అరికట్టవచ్చు. ఒక కప్పు మెంతికూర ఆకులను నీళ్లలో ఉడికించాలి. వాటిలో కొద్దిగా ఉప్పు కలపాలి. నీటిని వడగట్టి గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే అల్సర్లు తగ్గుముఖం పడతాయి. క్యాబేజీ రసం తాగడం వల్ల కడుపులోని అల్సర్లు తగ్గిపోతాయి. ఈ రసాన్ని రాత్రి పడుకోబోయే ముందు తాగాలి.

అడపాదడపా అరటిపండ్లు ఆరగించాలి. బనానాలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ పదార్థాలు అల్సర్లను అరికడతాయి. కడుపులో మంట తగ్గించడంలో తేనె బాగా ఉపయోగపడుతుంది. ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్ తర్వాత గ్లాసెడు నీళ్లలో ఒక టేబుల్ స్పూన్ తేనె కలిపి తీసుకుంటే మంచి గుణం కనిపిస్తుంది. కొబ్బరి నీళ్లు అల్సర్లను తగ్గిస్తాయి. పల్చటి మజ్జిగ

## తన సినిమాలకు

# ఏ స్టార్ హీరో పేరునూ వదలని మెగాస్టార్.!




మన టాలీవుడ్ లో లెజెండరీ హీరో అయినటివంటి బాక్సాఫీస్ బాద్షా మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో ఎన్నో రికార్డ్ బ్రేకింగ్ సినిమాలు ఉన్నాయి. ఒకప్పుడు ఒక్కో దర్శకునితో ఒక్కో రకమైన సినిమాలను చేస్తూ కనక వర్షం కురిపించారు. మరి అలా మెగాస్టార్ చేసిన కొన్ని అదిరిపోయే సినిమాలను ఇప్పుడున్న స్టార్ హీరోలలో ఎవరెవరు చేస్తే బాగుంటుందో అన్నది తన లేటెస్ట్ షో సామ్ జామ్ లో రివీల్ చేస్తున్నట్టు తెలుస్తుంది. దానికి సంబంధించి ఓ వీడియో కూడా వైరల్ అవుతుంది. సమంతా హోస్ట్ గా మన తెలుగు స్ట్రీమింగ్ యాప్ "ఆహా" లో మెగా స్టార్ తో ప్లాన్ చేసిన ఈ మెగా ఎపిసోడ్ లో తన సినిమాలకు గాను చరణ్, తారక్, బన్నీ, ప్రభాస్ ఇలా అందరి స్టార్ హీరోల పేర్లను కవర్ చేసేసారు.

మరి తన సినిమాల్లో ఏ హీరోకు ఎవరి పేరు సెట్టవుతుందో అన్నది తెలియాలి అంటే మాత్రం ఈ డిసెంబర్ 25న ఎక్స్ క్లూజివ్ గా స్ట్రీమ్ కానున్న ఈ మెగా ఎపిసోడ్ ను చూడాల్సిందే.

# ప్రభాస్ సినిమాకు అప్పుడే ఈ పని మొదలయిపోయిందా?



ప్రస్తుతం యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మొత్తం నాలుగు భారీ ప్రాజెక్టులను టేకప్ చేసిన సంగతి తెలిసిందే. అలాగే వాటిలో ఒక్కో దానిపై కూడా ప్రత్యేకమైన అంచనాలు నెలకొన్నాయి. అయితే వీటిలో విజువల్ పరంగా చాలా కాస్ట్ మరియు మేకర్స్ ఎంత వరకు అయినా సరే పెట్టడానికి రెడీ కాబడిన చిత్రం "ఆదిపురుష్". బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించనున్న ఈ భారీ మైథలాజికల్ వండర్ ఎలా ఉంటుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రామాయణం ఆధారంగా తెరకెక్కనున్న ఈ చిత్రంలో ప్రభాస్ రాముని పాత్రలో కనిపించనుండగా సైఫ్ అలీ ఖాన్ రావణ పాత్రలో కనిపించనున్నాడు. అయితే అంతకు మించి ఈ చిత్రాన్ని ఒక అద్భుతమైన విజువల్ ట్రీట్ లా తెరకెక్కించాలని ఫిక్స్ అయిన సంగతి తెలిసిందే. బడ్జెట్ లో దాదాపు అందుకే ఎక్కువ పెట్టనున్నారు. మరి ఇప్పుడు వారికున్న ఈ గ్యాప్ లో ఆదిపురుష్ టీం అదే పనిలో ఉన్నారని టాక్ వినిపిస్తుంది. ఆదిపురుష్ లోని ఆర్ట్ వర్క్ మరియు డిజైన్స్ పనులు ఇప్పుడు జరుగుతున్నట్టు టాక్. ఇక ఈ చిత్రానికి ఇంకా హీరోయిన్ ఎవరు అన్నది డిసైడ్ కాలేదు. మరి దీనిపై మరింత సమాచారం రావాల్సి ఉంది.

# సంవత్సరం కావస్తున్నా బన్నీ సినిమా రికార్డులే రికార్డులు.!



ఇంకో కొన్ని రోజులు ఉంటే స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ల కాంబోలో వచ్చిన హ్యాట్రిక్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ "అల వైకుంఠపురములో"కి ఏడాది పూర్తయిపోతుంది. ఈ సంవత్సరం కావస్తున్నా సరే ఈ సినిమా హవా మాత్రం ఇప్పటికీ ఏదొక కేటగిరీలో కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా అయితే ఈ సినిమా కు బిగ్గెస్ట్ ఎస్సెట్ గా నిలిచిన సంగీతం ఎన్నో వండర్స్ నమోదు చేసింది. యూట్యూబ్ నుంచి ఇంటర్నేషనల్ లెవెల్ వరకు సంచలన రికార్డులను నమోదు చేసిన ఈ చిత్రం లేటెస్ట్ గా మరో రెండు ఫీట్స్ ను అందుకుంది. దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ అమెజాన్ ప్రైమ్ మ్యూజిక్ లో ఈ 2020 ఏడాదిలో అత్యధికంగా స్ట్రీమ్ చేయబడిన తెలుగు ఆల్బమ్ గా నెంబర్ 1 స్థానంలో నిలవగా జియో సావన్ లో అయితే ఆల్ టైం రికార్డునే సెట్ చేసినట్టుగా తెలుస్తుంది. దాన్ని స్వయంగా ఈ చిత్ర సంగీత దర్శకుడు థమనే తెలిపాడు. జియో సావన్ లో "అల వైకుంఠపురములో" ఆల్బమ్ కు గాను ఏకంగా 178.7 మిలియన్ స్ట్రీమింగ్స్ తో సౌత్ ఇండియాలోనే ఆల్ టైమ్ రికార్డు నెలకొల్పినట్టు తెలిపారు. దీనితో బన్నీ సినిమా సెన్సేషన్ ఇంకా ఆగలేదు అని చెప్పి తీరాలి. ఈ చిత్రంలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటించగా గీతా ఆర్ట్స్ మరియు హారికా హాసిని వారు సంయుక్తంగా నిర్మాణం వహించిన సంగతి తెల్సిందే.

# డ్రెస్ చాలా టైట్‌గా ఉంది :సొనాక్షి



దబాంగ్ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి ఆరంభంలోనే బ్లాక్‌బస్టర్ అందుకుంది హీరోయిన్ సొనాక్షి సిన్హా. అందం, అభినయంతో ఆకట్టుకుంటూ విజయాలు సాధిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సొనాక్షి ఎప్పటికప్పుడు తన ఫొటోలను అభిమానులతో పంచుకుంటుంటుంది. తాజాగా హాట్ బ్లాక్ డ్రెస్ ధరించి తీయించుకున్న ఫొటోను సొనాక్షి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఈ హాట్ ఫొటోకు ఓ హాట్ కామెంట్ కూడా జోడించింది. %--%ఈ డ్రెస్ చూడటానికి ఎంత టైట్‌గా ఉందో.. వేసుకున్నా కూడా అంతే టైట్‌గా ఉంద%--%ని పేర్కొంది. ఈ ఫొటోలో సొనాక్షి హాట్ లుక్స్ నెటిజన్స్‌ను ఆకట్టుకుంటున్నాయి.

## "బంగారు బుల్లోడు" గా 'అల్లరి' నరేష్ ఎంటర్టైనర్ వచ్చేస్తుంది!

మన టాలీవుడ్ లో ఎంటర్టైనింగ్ సినిమాలకు ఒకప్పుడు నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ ఎలా అయితే కేరాఫ్ అడ్రెస్ గా నిలిచారో ఆ తర్వాత హీరో అల్లరి నరేష్ కొన్నాళ్ల పాటు తన హవాను కొనసాగించాడు. అలాగే ఈ ఇద్దరు నటులు కూడా కేవలం కామెడీ రోల్స్ కు మాత్రమే పరిమితం కాకుండా ఎలాంటి పాత్రను అయినా సునాయాసంగా చేయగలరు. అయితే అల్లరి నరేష్ కు ఈ ఎంటర్టైన్మెంట్ సినిమాల్లో చాలా కాలం పాటు గడ్డు కాలం తప్పలేదు. దానితో "నాంధి" భిన్నమైన సినిమాను హీరోగా టేకప్ చేసాడు. కానీ ఇప్పుడు తాను హీరోగా పూజా జావేరి హీరోయిన్ గా నటించిన సినిమాతో ఇదే రానున్న సంక్రాంతికి తన ఫుల్ లెంగ్త్ ఫ్యామిలీ అండ్ కామెడీ ఎంటర్టైనర్ తో దూసుకొచ్చేస్తున్నాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్టైన్మెంట్స్ వారితో గిరి పలిక దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం "బంగారు బుల్లోడు"ను ఒక పోస్టర్ తో వదిలి వచ్చే సంక్రాంతికి గాను విడుదల చేస్తున్నట్టుగా ప్రకటించేసారు. అల్లరి నరేష్ నుంచి కూడా ఒక అదిరిపోయే ఎంటర్టైనర్ వచ్చి చాలా కాలమే అయ్యింది. మరి ఈ చిత్రం పండుగకు స్పెషల్ గా నిలుస్తుందో లేదో చూడాలి.




# ఏమైతేనేం విజయ్ బాలీవుడ్ ఎంట్రీ ఖాయం



స్టార్ నటుడు విజయ్ సేతుపతి కేవలం తమిళ పరిశ్రమకు మాత్రమే పరిమితం కాకుండా ఇతర భాషల మీద కూడ దృష్టి పెడుతున్నారు. ఇప్పటికే తెలుగులో సినిమాలు చేస్తున్న ఆయన బాలీవుడ్ పరిశ్రమలోకి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ముందుగా అనుకున్న ప్రకారం అయితే సేతుపతి ఆమిర్ ఖాన్ చేస్తున్న 'లాల్ సింగ్ చద్దా' సినిమాలో ఒక కీ రోల్ చేయాల్సింది. హాలీవుడ్ క్లాసిక్ 'ఫారెస్ట్ గంప్'కు ఇది రీమేక్. కానీ కొన్ని కారణాల వలన సేతుపతి ఆ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నారు. ఇంతలోనే ఆయనకు ఇంకో ఆఫర్ వచ్చిందట. అయితే ఈసారి వెబ్ సిరీస్. పాపులర్ యంగ్ హీరో షాహిద్ కపూర్ చేయనున్న వెబ్ సిరీస్ నందు సేతుపతి ఒక ప్రధాన పాత్ర చేయనున్నారు. దీన్ని రాజ్ అండ్ డీకే డైరెక్ట్ చేయనున్నారు. గతంలో వీరు చేసిన 'ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ భారీ విజయాన్ని దక్కించుకుంది. సో.. ఆమిర్ ఖాన్ సినిమాతో మిస్సైన బాలీవుడ్ డెబ్యూ అవకాశం ఆయనకు ఈ వెబ్ సిరీస్ ద్వారా అందిందన్నమాట. ఇకపోతే విజయ్ తమిళంలో నాలుగు సినిమాలు చేస్తున్నారు. అలాగే తెలుగులో 'ఉప్పెన' చిత్రంలో ప్రతినాయకుడి పాత్ర చేశారు. త్వరలోనే ఈ సినిమా విడుదలకానుంది.

## తారక్, త్రివిక్రమ్ ల టార్గెట్ మళ్లీ అప్పటికేనా.?

భయంకరమైన మాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న టాలీవుడ్ హీరోల్లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా ఒకరు. మరి అలాంటి తారక్ లో అంతకు ముందు ఎప్పుడు చూపించని మాస్ యాంగిల్ ను ఎవరూ ఊహించని విధంగా "అరవింద సమేత" చిత్రంలో చూపించిన చూపించిన దర్శకుడు త్రివిక్రమ్. ఇక అక్కడ నుంచి ఈ కాంబోపై స్పెషల్ అంచనాలు సెట్టయ్యాయి. మరి ఆ తర్వాత వీరి కాంబో నుంచి మరో సినిమాను ఆశించాలని అనుకున్న అభిమానులకు పెద్దగా గ్యాప్ ఇవ్వకుండానే మరో సినిమాను ప్రకటించేసారు. అయితే ప్రస్తుతం "%===%" షూట్ లో బిజీగా ఉన్న తారక్ దాని తర్వాత వెంటనే త్రివిక్రమ్ ప్రాజెక్ట్ లో పాల్గొననున్నారు. అయితే ఈ చిత్రాన్ని కూడా ఈ కాంబో మళ్ళీ దసరా కల్లా పూర్తి చేసేసి నిలిపే అవకాశం ఉందని టాక్ వినిపిస్తుంది. వీరి కాంబోలో వచ్చిన లాస్ట్ సినిమా అరవింద సమేత ను కూడా దసరా కానుకగా విడుదల చేశారు.

# లహరి ఫిల్మ్స్‌తో కలిసి పనిచేస్తున్నట్టు ప్రకటించిన ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్..!




తెలుగులో లీడింగ్ డిజిటల్ కంటెంట్ హౌస్‌లో ఒకటిగా పేరు తెచ్చుకుని, గత 5 సంవత్సరాలలో యూట్యూబ్ ఛానెళ్ల నెట్‌వర్క్ ద్వారా 1000కి పైగా వీడియోలను రిలీజ్ చేసి ఎంతో ప్రేక్షకాదరణ పొందిన ఛాయ్ బిస్కెట్ తెలుగులోని ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ ప్రొడక్షన్ హౌస్ మరియు దాని అసోసియేషన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. అయితే ప్రముఖ ఆడియో కంపెనీ లహరి మ్యూజిక్ యొక్క చలన చిత్ర విభాగం లహరి ఫిల్మ్స్ తో కలిసి ఈ చిత్రాలను రూపొందించబోతుంది. అయితే వీరి మొదటి చిత్రం యొక్క ఫస్ట్ లుక్‌ను న్యూ ఇయర్ రోజు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఛాయ్ బిస్కెట్ కో ఫౌండర్ అనురాగ్ మాట్లాడుతూ ఛాయ్ బిస్కెట్ ఎల్లప్పుడూ మంచి కథలను ఎంచుకుంటుందని తెలిపారు. అలాగే ప్రతిభావంతులైన రచయితలు, నటీనటులు, దర్శకులు మరియు ఇతర కళాకారులకు ఒక వేదికను అందించడమే ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేస్తూ సరికొత్త సినిమాలను చేయబోతున్నామని తెలిపారు. ఇక ఛాయ్ బిస్కెట్ కో ఫౌండర్ శరత్ చంద్ర మాట్లాడుతూ నాణ్యమైన కథలతో క్రొత్త ప్రతిభను ప్రోత్సహించడం మా బలమని, మేము దీన్ని డిజిటల్ ప్రదేశంలో విజయవంతంగా పూర్తి చేశాం మరియు ఫీచర్ ఫిల్మ్ స్థలంలో కూడా అదే విధంగా చేయటానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. లహరి ఫిల్మ్‌తో భాగస్వామ్యం కావడం నిజంగా మంచి అవకాశమని ఇది మాకు మరిన్ని అవకాశాలను కల్పిస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. లహరి మ్యూజిక్, లహరి ఫిల్మ్స్ పార్ట్‌నర్ చంద్రు మనోహర్ మాట్లాడుతూ సంగీత పరిశ్రమలో 45 సంవత్సరాల అనుభవం ఉన్న మాకు నిర్మాణ రంగంపై ఆసక్తి ఏర్పడిందని, ఇప్పటికే కన్నడలో సినిమాలు నిర్మిస్తున్న మేము తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టడానికి ఛాయ్ బిస్కెట్ మాకు సరైన భాగస్వామిగా భావిస్తున్నామని అన్నారు. యంగ్ టాలెంట్, మా ఫిలిసోఫీలు మరియు విజన్ మ్యాచ్ మాకు చాలా ఇష్టమని, మా సంస్థలో యంగ్ టాలెంట్ కు అవకాశం ఇచ్చి మంచి సినిమాలు నిర్మించడానకి సన్నాహాలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ మరియు లహరి మ్యూజిక్ యొక్క అసోసియేషన్ ఇప్పటికే 2021లో అరంగేట్రం చేయబోయే కొంతమంది యువ ప్రతిభావంతులైన దర్శకులతో సినిమాలు రూపొందించడానికి ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఆ వివరాలను కూడా త్వరలోనే వెల్లడించనున్నట్టు తెలుస్తుంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989